AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 239 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 11-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



నన్ను తొక్కితే..
నేను ఎక్కుతా



జగన్ ఐదేళ్లలో వేల కోట్లు
దోచుకున్నారు

## పిల్లలపై ఒత్తిడి పెరుగుతోంది..
# తల్లిదండ్రులు ఆలోచించాలి

**భారత్-యూకే సహజ భాగస్వాములు: ప్రధాని మోదీ**

విద్యార్థుల ప్రతిభను మించి వారిపై ఒత్తిడి చేస్తున్నారు


ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇండ్లాస్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు.



ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇండ్లాస్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మిగతా 2లో

## అలాంటి రోజు వస్తే.. రాజకీయాలు వదిలేస్తా



పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ మరియు సమీప ప్రాంతాల సాగర తీరంలో పరిశ్రమల కాలుష్యం కారణంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉప్పాడలో నిర్వహించిన బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడారు.

పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ మరియు సమీప ప్రాంతాల సాగర తీరంలో పరిశ్రమల కాలుష్యం కారణంగా మిగతా 2లో

# 'ఉల్లి రైతు గోడు పట్టదా?

**పవన్‌కు ఏపీ రోడ్లు ఎలా తెలుస్తాయి?'**

ఉల్లి ధర దారుణంగా పడిపోతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి. ?

కూటమి ప్రభుత్వం వెంటనే ఉల్లిరైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



ఉల్లి ధర దారుణంగా పడిపోతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి. ?కూటమి ప్రభుత్వం వెంటనే ఉల్లిరైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లు ఒక డ్రామా, తుపాకి రాముని లాగా సీఎం నిర్ణయాలు



❄బీసీ రిజర్వేషన్లు ఒక డ్రామా అని, తుపాకి రాముని లాగా సీఎం నిర్ణయాలు ఉన్నాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ఆరోపించారు.

❄ముఖ్యమంత్రికి పాలన తెలియదు. అసలు అవగాహన లేదని మంత్రులు కూడా అట్లానే ఉన్నారని అన్నారు.

❄కోర్టును గౌరవించకుండా పొద్దుగాల నామినేషన్లు తీసుకొని సాయంత్రం నవ్వులపాలయ్యే పరిస్థితి ఈ ప్రభుత్వానిదని అన్నారు.

బీసీ రిజర్వేషన్లు ఒక డ్రామా అని, తుపాకి రాముని లాగా సీఎం నిర్ణయాలు ఉన్నాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ఆరోపించారు. మిగతా 2లో

## రిజర్వేషన్లు 50 శాతం మించకుండా 2018లో
# బీఆర్ఎస్ చట్టం చేసింది

**బీఆర్ఎస్, బీజేపీలే అడ్డుకున్నాయి..**

**కేంద్రంలోని బీజేపీప్రభుత్వం చట్టం కాకుండా నిలిపివేసింది**

**42 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం**

**బీసీ రిజర్వేషన్ బిల్లు ఆపడంలో వారి కుట్ర స్పష్టంగా కనిపించింది'**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలే అడ్డుకున్నాయని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ధ్వజమెత్తారు.

2018లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థల్లో రిజర్వేషన్ 50 శాతం మించకుండా చట్టం చేసిందని, అదే ఉరితాడుగా తయారైందని అన్నారు.

2019లో ఎన్నికలు జరిపిన వెంటనే ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కులగణన చేసి జీవో ఇచ్చేదన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమలు కాకుండా ఆ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు.


బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే ఎంపిరికల్ డాటా అవసరమని హైకోర్టు చేసిన సూచనతోనే ప్రభుత్వం సైంటిఫిక్‌గా అధ్యయనం చేసి జీవో 9 తీసుకొచ్చిందన్నారు.

బిల్లును అసెంబ్లీలో ఆమోదించి పంపితే బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్రం దానిని చట్టం కాకుండా నిలిపివేసిందని ఆరోపించారు.

బీఆర్ఎస్, బీజేపీ కూడబలుక్కొని బీసీల నోటికాడి ముద్దను దూరం చేశాయన్నారు.

కాంగ్రెస్ పార్టీ కోర్టులను, చట్టాలను గౌరవిస్తుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో చట్టబద్ధంగా ఎన్నికలకు వెళ్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు.

'బీసీ రిజర్వేషన్ల బిల్లు ను ఆపింది బీజేపీ ప్రభుత్వం కాదా?, రిజర్వేషన్లు 50 శాతం మించకుండా చట్టం చేసింది బిఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. ఇక్కడ ఆ రెండు పార్టీల కుట్ర స్పష్టంగా కనబడుతుంది. 42 రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం... తెలంగాణ మోడల్ దేశం మొత్తం అమలు చేసేలా మా కార్యాచరణ ఉంటుంది.



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలే అడ్డుకున్నాయని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ధ్వజమెత్తారు. బీసీలకు 42 శాతం మిగతా 2లో

## నోటిఫికేషన్ వచ్చాక స్టే ఇవ్వడం దారుణం



ఏపీ

❖స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చాక హైకోర్టు బీసీ రిజర్వేషన్ జీవోపై స్టే ఇవ్వడం దారణమని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు.

❖రిజర్వేషన్లపై బీసీలు గంపెడాశలు పెట్టుకున్నారని.. ఈ సమయంలో ఇలాంటి తీర్పును తాము ఆశించలేదని అన్నారు.

❖ఎట్టి పరిస్థితుల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చాక హైకోర్టు బీసీ రిజర్వేషన్ జీవోపై స్టే ఇవ్వడం దారణమని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మిగతా 2లో

## రక్షణ ఖర్చు పెంచరా?
## నాటో నుంచి స్పెయిన్‌ను బహిష్కరించండి


రక్షణ ఖర్చు పెంచడం లేదంటూ స్పెయిన్‌పై ట్రంప్ ఆగ్రహం

నాటో కూటమి నుంచి స్పెయిన్‌ను బహిష్కరించాలని సూచన




## ఆ విమానం కూలిపోవడడానికి కారణం మేమే: పుతిన్

అజర్‌బైజాన్ విమాన ప్రమాదంలో రష్యా పాత్రపై పుతిన్ తొలిసారి అంగీకారం



గతేడాది అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ప్రయాణికుల విమానం కూలిపోయిన ఘటనలో తమ వైమానిక దళం పాత్ర ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్ మిగతా 2లో

## ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు జారీ

ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం సంభవించింది.



ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం సంభవించింది. మిండనోవా ద్వీపంలో రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.4తో భూమి కంపించినట్టు అధికారులు తెలిపారు. భూకంపం నేపథ్యంలో పిలిప్పీన్స్‌లో మిగతా 2లో

## లిక్కర్ కేసులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి భారీ ఊరట



❖వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది.

❖కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయగా..ఆ తీర్పు సవాలు చేస్తూ తాజాగా ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మిగతా 2లో

## పెండింగ్ ప్రోత్సాహకాలు
# వెంటనే చెల్లిస్తాం

**స్టార్ట్‌పల వృద్ధిలో దేశంలోనే టాప్‌గా ఉండాలి**

**ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**పాలిటెక్నిక్ కళాశాలలను తీర్చిదిద్దాలి**

రాష్ట్ర యువతకువిదేశీ కొలువులు

ఓంక్యాప్ ద్వారా ఐదేళ్లలో లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యం

నైపుణ్యాభివృద్ధిపై సమీక్షలో మంత్రి లోకేశ్

రాష్ట్రంలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటుకు నామ్‌టక్ సంస్థ ముందుకొచ్చినట్లు వెల్లడి

ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు పెండింగ్ ప్రోత్సాహకాలు వెంటనే చెల్లించాలని నిర్ణయం

రాబోయే ఐదేళ్లలో ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రణాళిక

రానున్న రెండు నెలల్లో వాట్సాప్ ద్వారా వెయ్యి ప్రభుత్వ సేవలు అందుబాటులోకి

రేపటి కేబినెట్ భేటీలో క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల కార్యకలాపాలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మిగతా 2లో

రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు ఆయా పరిశ్రమలతో నిత్యం సంప్రదింపులు జరపాలని ఈడీబీ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులు, ఆయా పెట్టుబడుల ప్రస్తుత స్థితిపై సమావేశంలో చర్చించారు.



## పారిశ్రామికవేత్తలని జగన్ అండ్ కో బెదిరిస్తున్నారు



▶▶వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై అనకాపల్లి ఎంపీ రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

▶▶అక్రమాలు, అవినీతి బయటపడతాయనే భయంతో ఏపీ అసెంబ్లీకి జగన్ రావడం లేదని సెటైర్లు గుప్పించారు.

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై అనకాపల్లి ఎంపీ రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు, అవినీతి బయటపడతాయనే భయంతో ఏపీ అసెంబ్లీకి మిగతా 2లో

అఖండ భూమి

శనివారం 11-10-2025

# స్వామివారి కళ్యాణం పేరుతో అధికారుల విదేశీ యాత్రలపై విచారణ జరిపించాలి....

బిజెపి పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ డిమాండ్....



**యాదగిరిగుట్ట అక్టోబర్ 10. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన ఉద్యోగులు, అర్చకులు రెండు దఫాలుగా విదేశాలలో స్వామివారి కళ్యాణం కోసం వెళ్లారని బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్ చెప్పారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో అఖండభూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఆలయ పరిపాలన గాలికి వదిలేసి, ఆలయ డిఈఓ, ఏఈఓ స్థాయి గల అధికారులు సుమారు 4 రోజులపాటు విదేశాలకు వెళ్లడం వలన స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులు ఇక్కడ పడుతున్న బాధలు ఎవరు పరిష్కరిస్తారని ప్రశ్నించారు. అధికారులు విదేశాలకు వెళ్లడం వలన ఇక్కడ పరిపాలన కుంటుపడిందని ఆరోపించారు. మరో డీఈవో స్థానంలో ఉన్న కూడా ఏఈఓకు దేవస్థానం బాధ్యతలు అప్పజెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఏ దేవాలయం ఉద్యోగస్తులు కూడా విదేశాలకు వెళ్లలేదని తెలిపారు. మన యాదగిరిగుట్ట దేవస్థానం ఉద్యోగులు, అర్చకులు ఎందుకు విదేశాలకు వెళ్తున్నారని ప్రశ్నించారు. అధికారులు, అర్చకుల విదేశీ పర్యటన వెనుక ఆంతర్యం ఏమిటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. విదేశాలలో స్వామివారికి వచ్చిన ఆదాయం, వ్యయాలపై శ్వేత పత్రం విడుదల చేసి, స్వామివారి భక్తుల అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ప్రతిరోజు దేవస్థానం ఆదాయం రాత్రి సమయాలలో చెబుతున్నట్లుగానే, విదేశాల నుండి వచ్చిన ఆదాయ వివరాలు బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, అర్చకుల స్వార్థం కోసం విహారయాత్రలకు వెళ్తున్నారా అనే అనుమానం భక్తులలో ఉందని అన్నారు. విదేశాలలో స్వామివారికి ఆదాయం వస్తుందా అనే అంశంపై సంబంధిత దేవాదాయ శాఖ కమిషనర్, ఈవో స్పందించి, స్వామివారి భక్తుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వెంటనే భక్తుల అనుమానాలను నివృత్తి చేయకుంటే, బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు....

# మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గొంగిడి....



**ఆలేరు అక్టోబర్ 10.(అఖండభూమి న్యూస్):** సిద్ధిపేట జిల్లా, చిన్న కోదూరు మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పితృమూర్తి ఎర్రోళ్ల విజ్జయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి శుక్రవారం నాడు శ్రీనివాస్ నివాసానికి వెళ్లి, ఆయన పితృమూర్తి విజ్జయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు , తదితరులు పాల్గొన్నారు....

# 750 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని సురక్షితం చేసిన హైడ్రా



**హైదరాబాద్ అక్టోబర్ 10. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని బంజర హిల్స్ లో దాదాపు 750 కోట్ల విలువ గల ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం నాడు హైడ్రా స్వాధీనం చేసుకుంది. వివరాలలోకి వెళితే 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో జలమండలికి 1,20 ఎకరాలను గతంలో ప్రభుత్వం కేటాయించింది. ఆ 1,20 ఎకరం తో పాటు మొత్తం ఐదు ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించి, భూమి చుట్టూ కంచ వేయించి, అందులో బౌన్సర్లతో పాటు కుక్కలను కాపలా పెట్టారు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం ఐదు ఎకరాల భూమిని తన ఆధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు నిర్మించుకొని, సహారా కాస్తున్నాడు. ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకొని మద్యం సేవించి, సమీప ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. అనేక నివాస ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు నీటి రిజర్వాయర్ నిర్మించాలని జలమండలి చేసిన ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నారు. దీంతో జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. స్పందించిన హైడ్రా తప్పుడు సర్వేనెంబర్ (403/52) తో పార్థసారథి ప్రభుత్వ భూమి కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారని హైడ్రా విచారణలో నిరూపితం అయింది. రెవిన్యూ, జలమండలిలు సంయుక్తంగా బంజర హిల్స్ పోలీస్ స్టేషన్లో 4 క్రిమినల్ కేసులు పెట్టారు. ఆన్ రిజిస్టర్డ్ సేమ్ బీడీతో ఐదు రకాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి దబాయిస్తూ, ప్రభుత్వాన్ని, జలమండలి, రెవిన్యూ శాఖ అధికారులను ఇబ్బంది పెడుతున్నట్టు హైడ్రా విచారణలో స్పష్టం కావడంతో షేక్ పేట రెవిన్యూ అధికారుల లేక మేరకు భారీ బందోబస్తు మధ్య పార్థసారథి వేసిన కంచెలోపలి షెడ్లను హైడ్రా తొలగించి, ఐదు ఎకరాల భూమి చుట్టూ కంచెను ఏర్పాటు చేసి, ప్రభుత్వ భూమిగా బోర్డులను ఏర్పాటు చేసింది. ఈ విషయం తెలుసుకున్న పలువురు హైడ్రా పనితీరును అభినందించారు....

# 42 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి....

ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య ఆరోపణ....




**ఆలేరు అక్టోబర్ 10. (అఖండభూమి న్యూస్):** గత శాసనసభ ఎన్నికలకు ముందు బీసీలకు అన్ని రంగాలలో న్యాయం చేస్తానని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్దెనెక్కిన తర్వాత నిరంతరం బీసీలను మోసం చేస్తున్నారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆరోపించారు. శుక్రవారం నాడు హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం బీసీలను బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, బీసీ నాయకులు అప్రమత్తం చేసినప్పటికీ 42 శాతం రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను వంచించి, దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆందోళన చేస్తానని చెప్పి తూతూ మంత్రంగా నిర్వహించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు అందులో పాల్గొనలేకపోవడమే కాంగ్రెస్ పార్టీకి బీసీలపై ఉన్న నిజమైన ప్రేమ స్పష్టం అవుతుందని ఆరోపించారు. బీసీలను మోసం చేసేందుకు శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టుల ద్వారా 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కుట్రలు చేసిందని మండిపడ్డారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు....

# చిట్యాల తహసిల్దార్ ను ఏసీబీ అరెస్టు చేయడం శుభపరిణామం

ఆనకొండ లాంటి, ఆయన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి....

ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె డిమాండ్....



**చిట్యాల అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చిట్యాల తహసిల్దార్ ను అవినీతి నిరోధక శాఖ విభాగం అధికారులు అరెస్టు చేయడం శుభ పరిణామం అని పిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి అన్నారు. ఆనకొండ లాంటి తాసిల్దార్ అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఆయన తహసిల్దార్ కార్యాలయం ముందు మాట్లాడుతూ చిట్యాల రెవిన్యూ పరిధిలో పరిష్కరించాల్సిన భూ సమస్యలను పరిష్కరించకుండా, తహసిల్దార్ ల్యాండ్ మాఫియాకు పూర్తిస్థాయిలో సహకరిస్తూ, డబ్బు సంపాదనే దేంగా పెట్టుకుని, పాలకొండ లాంటి అవినీతిపరుడు గా మారాడని ఆరోపించారు. గురువారం నాడు ఏసీబీ అధికారులు ఆయనను రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడాన్ని అభినందించారు. అతని అవినీతిపై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరారు. ప్రజల కష్టార్జితంతో వేతనాలు పొందుతున్న తాసిల్దార్ ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ల్యాండ్ మాఫియాకు సహకరిస్తూ, లంచాలను ప్రోత్సహిస్తూ, లంచం ఇచ్చిన అక్రమార్కులకు కొమ్ముకాస్తూ, న్యాయంగా లబ్ధి పొందాల్సిన అభాగ్యుల విషయంలో భయభీతికి గురిచేసిన అతని కార్యకలాపాలతో విసుగెత్తిన బాధితులను ఆదుకోవాలని, రెండు రోజుల క్రితం ఇతని అవినీతిపై అఖండ భూమి న్యూస్ లో సైతం ప్రచురితం అయ్యింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు అధికారులు అతనిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్పిఎస్ నాయకులు బర్రె సంజీవ, కూరాకుల సురేష్, మహంకాళి శ్రీనివాస్, జిట్టా రమేష్, జోబు శేఖర్, పాల చిన్న నరసింహ, చింత శ్యామ్, కోళ్ల శివ, తదితరులు పాల్గొన్నారు....

# 13న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ఆందోళన కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

**భువనగిరి అక్టోబర్ 10. (అఖండభూమి న్యూస్):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసనగా అక్టోబర్ 13న కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ఆందోళన కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగలు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మున్సిపల్ కేంద్రంలోని మహనీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడి, భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని తెలిపారు. సనాతన ధర్మం పేరుట ఒక మతోన్మాద ఉగ్రవాది, అవమానకరమైన రీతిలో ప్రధాన న్యాయమూర్తి పై పాదరక్ష విసరడం సభ్య సమాజం తరలించుకునే అంశంగా అభివర్ణించారు. సనాతన ధర్మాన్ని మోస్తున్నాం అని చెప్పే దుర్మార్గ మతోన్మాదుల చర్యలను తిప్పికొట్టేందుకు భారత సమాజం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.




ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ మాదిగ పిలుపుమేరకు అక్టోబర్ 13న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అక్టోబర్ 17న అన్ని మండలాలలోని తహసిల్దార్ కార్యాలయాల ముందు ఆందోళన. అక్టోబర్ 22న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. మనువాద, మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద



సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, దళిత ఐక్యవేదిక చైర్మన్ బట్టు రామచంద్రయ్య, ఎమ్మెస్ పి జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు బండారి శివశంకర్ మాదిగ, సోలిపేట రామస్వామి మాదిగ, మైలారం జంగయ్య మాదిగ, స్పెషల్ కందుల నర్సింగ్ రావు మాదిగ, పుల్లూరి రవి మాదిగ, గట్టు రాములు మాదిగ, జాలపు సిద్ధారెడ్డి, సూరారం రాజు మాదిగ, బీబీనగర్ లక్ష్మణ్ మాదిగ, గట్టు రాములు మాదిగ, బాలేంల సురేష్ మాదిగ, నరేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు....

# సింగరేణి భూమి కబ్జాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం


భారత కమ్యూనిస్టు పార్టీ
బెల్లంపల్లి పట్టణ సమితి, మంచిర్యాల జిల్లా.
Date: 10/10/2025
విషయం:- సింగరేణి భూమి కబ్జాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం - భారత కమ్యూనిస్టు పార్టీ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బెల్లంపల్లి బ్రాంచ్.

భారత కమ్యూనిస్టు పార్టీ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బెల్లంపల్లి బ్రాంచ్

**బెల్లంపల్లి అక్టోబర్ 10( అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం పద్మశాలి భవన్ వెనకాల గల



సౌత్ కాస్కట్ గనికి సంబంధించిన భూమి కబ్జా విషయమై మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కు భూమి కబ్జా కాకుండా చూడవలసిందిగా పూర్తిగా సింగరేణి స్వాధీనంలోకి తీసుకోవాల్సిందిగా కోరుతూ మెమొరండం ఇవ్వడం జరిగింది. ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట స్వామి మాట్లాడుతూ... బెల్లంపల్లి పట్టణంలో 1928 సంవత్సరంలో సింగరేణి బొగ్గు గనులు ప్రారంభించడం జరిగింది.పట్టణంలో అనేక బొగ్గు గనులతో కార్మిక బస్తీలతో నిండు పున్నమి చంద్రునిలా పట్టణం వికసించేది,సింగరేణి కంపెనీకి 80 సంవత్సరాలుగా సిరులు అందించిన పట్టణంలో బజార్ ఏరియాకు సౌత్ కలస్కట్ బొగ్గు గని నడిచింది,ఈ గనికి అనుకొని క్యాంటీన్,ఎస్ఎంపిసి ఆఫీస్, కోల్ శాంపిల్ ఆఫీస్,సివిల్ డిపార్ట్మెంట్, లాంప్ క్యాబిన్ కార్యాలయం కూడా ఉండేవి,కన్యకా పరమేశ్వరి దేవాలయం, పద్మశాలి ఫంక్షన్ హాల్ స్థలంలో సివిల్ డిపార్ట్మెంట్ కాంట్రాక్టు క్యాజువల్ వర్కర్స్ ను డిస్ట్రిబ్యూషన్ చేసే ఆఫీసు అలాగే సిమెంట్ పోల్స్ సిమెంట్ ఇటుకలు ఈ స్థలంలో తయారు చేసేవారు,సింగరేణి అధికారులు గతంలో పనిచేసిన వారు ఇట్టి స్థలాన్ని రెండు దేవాలయాలకు ఇవ్వడం జరిగింది,పద్మశాలి భవన్లో ఇప్పటికే సింగరేణి యాజమాన్యం ఇచ్చిన స్థలం కాంపౌండ్ వాల్ లోపల ఇంకా ఖాళీ స్థలం ఉన్నప్పటికీ కాంపౌండ్ వాల్ అవతల దేవుని విగ్రహాల పేరట పూజలు చేయడం అంటేనే ఖాళీ స్థలాన్ని కబ్జా చేయడం సమంజసంగా లేదు,ఈ విషయంలో సింగరేణి యాజమాన్యం సింగరేణి అధికారులు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని ఎమ్మెల్యే పై వాస్తవాలను అర్థం చేసుకొని అట్టి స్థలాన్ని ఖాళీ చేయించడానికి సింగరేణి యాజమాన్యానికి సహకరించాలని, తప్ప కబ్జాదారులను ప్రోత్సహించడం ఏమాత్రం భావ్యం కాదన్నారు. సిఎండి సింగరేణి వాస్తవాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నమన్నారు. అలాగే కొన్ని సంవత్సరాల క్రితం ఉత్పత్తి ఉత్పాదకత అవసరాల రీత్యా ఏర్పాటు చేసిన ఎక్స్ప్లోరేషన్ డివిజన్ ఆఫీసు,ఏజెంట్ ఆఫీసు,వర్క్ షాప్,పవరోజ్ ఓల్డ్ సి ఎస్ పి,మమ్మద్ హుస్సేన్ షెడ్ టింబర్ యాడు,ఓల్డ్ జిఎం ఆఫీస్,టింబర్ డిపార్ట్మెంట్ ఆఫీస్ లు ఉన్నవి,ఈ భూములను కాపాడాలని సింగరేణి ఉన్నత యజమాన్యానికి బెల్లంపల్లి ప్రాంతంలో ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులకు ఇట్టి భూములను సింగరేణి స్థలాలను కబ్జాకోరుల నుండి కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం పద్మశాలి భవన్ ముందు నిర్మించిన అక్రమ కట్టడాలను నిలిపివేయాలని కోరుచున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటిసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్,బ్రాంచ్ సహాయ కార్యదర్శి తిరుపతి గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య,బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, బెల్లంపల్లి పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం,పట్టణ కోశాధికారి మంతన రమేష్,నాయకులు రత్నం ఐలన్న తదితరులు పాల్గొన్నారు...

# హైదరాబాద్ రాజధాని మియాపూర్ చౌరస్తాలో జరిగిన బంద్ సక్సెస్

బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్.

**రంగారెడ్డి అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** మియాపూర్ మెయిన్ చౌరస్తాలో బిసి కుల సంఘాలు రాష్ట్రవ్యాప్త బందుకు పిలుపుకు నిరసనగా బందు ప్రశాంతంగా జరిగిందని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పేర్కొన్నారు, ఈసందర్భంగా శేరిలింగంపల్లి జేఏసీ చైర్మన్ టిఆర్పి శేర్లింగంపల్లి అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో నిరసన బంద్ కార్యక్రమంలో తెలంగాణ బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ రాష్ట్రవ్యాప్త బంధు కార్యక్రమంలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేసి బంద్ పాటించడం జరిగింది. బిసి బంద్ ధర్నా కార్యక్రమంలో అధ్యక్షులు బి. రమేష్ యాదవ్ అడ్వకేట్ మాట్లాడుతూ ముఖ్యంగా 42% కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తప్పక ఇవ్వాల్సిందే హైకోర్టు స్టే ఉన్నందున లోకల్ బాడీ ఎన్నికలు ఆపడం ఆ తర్వాత మేము ఎంతకైనా తెగించి మేము కూడా సుప్రీంకోర్టు వరకు వెళ్లిన 42 శాతం సాధిస్తాం పోరాటమే మా ఏకైక మార్గం వదిలేది లేదు 56% ఉన్న మాకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తే తప్పేంటి జన గణన జరిగిన తర్వాత జీవో వచ్చింది ఎలక్షన్ డిక్లేర్ అయిన తర్వాత ఎందుకు ఆపడం జరుగుతుందని కోట్లు కూడా బీసీలకు అన్యాయం చేస్తున్నట్టుగానే మేము భావిస్తున్నామని ఆరోపించారు. బిజెపి గానీ కాంగ్రెస్ టిఆర్ఎస్ ఏ పార్టీ అయినా మద్దతు తెలిపి మాకు 42 శాతం రిజర్వేషన్ వచ్చేవరకు ఉంటే తప్ప తప్పకుండా మిమ్మల్ని బుద్ధి




చెప్పే విధంగా ఉద్యమాలు చేస్తామన్నారు,ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్రర్ యాదవ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందే అని చెప్తూ రాజకీయ సామాజిక ఆర్థిక 70 సంవత్సరాల నుండి జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి పోరాడి మేము అధికారమే సాధించుకుంటామని మేమెంతో మాకు ఎంత మా ఓట్లు వేసుకొని తప్పకుండా మేము సాధిస్తామని గంట పతంగా తెలియజేసుకుంటూ ప్రజలు కూడా బీసీ జనాలు మొత్తం ఏకధాటిగా ఐకమత్యంతో ఏకమై ఉద్యమంలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ అందరు కూడా జేఏసీగా ఏర్పాటు చేసి మన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిందిగా బీసీలకు ఎస్సీ ఎస్టీ లందరికీ రిక్వెస్ట్ చేయడం జరిగింది. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో అయినా బీసీ రిజర్వేషన్ 42% మేము సాధిస్తాం



న్యాయపరంగా కోర్టు ద్వారా అయినా పర్లేదు లేదంటే మేము పోరాడిన మొత్తం తెలంగాణను దిగ్బంధము చేసిన మేము సాధిస్తామని గంటపత్రంగా మేము తెలియజేస్తున్నాం. కోర్టు స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు ద్వారా అయినా మేము సాధిస్తామని అనుకుంటున్నామన్నారు. బిజెపి పార్టీ గవర్నర్ సంతకం చేయించడం పార్లమెంట్లో కూడా అనుకూలంగా బిల్లు పెట్టి చట్టం చేయాలని మేము కోరుతున్నామని ఆ రకంగా జరిగే పక్షంలో అన్ని పార్టీలకు బుద్ధి చెప్తామని కోరడం జరిగిందన్నారు. ముఖ్యంగా బంద్ కార్యక్రమంలో మియాపూర్ ప్రాంతాల వారు పాల్గొని ప్రజల దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో భేరి రామచంద్ర యాదవ్ తో పాటు రమేష్ యాదవ్ అధ్యక్షులు ఆర్కే సాయన్న బీ నర్సింగ్ ముదిరాజ్, వికారాబాద్ జిల్లా బిసి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు శంకర్, కంకల్ బిసి అధ్యక్షులు శ్రీనివాస్, విజయలక్ష్మి బి. కృష్ణ, మల్లయ్య బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు తదితరులు అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు

# సుప్రీంకోర్టు సి జె ఐ పై దాడిని తీవ్రంగా ఖండించిన : కొమ్ము గణేష్ !!



**మునుగోడు/చండూర్ అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ న్యాయవ్యవస్థ ,ప్రపంచ న్యాయవ్యవస్థ కు మార్గదర్శి గా ఉండేవిధంగా రూపుదిదుకుంది అలాంటి న్యాయవ్యవస్థ కు మొదటి వ్యక్తి భారత ప్రధాన న్యాయమూర్తి అలాంటి వ్యక్తి పై దాడి చేసుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు దాడి కి పాల్పడిన వ్యక్తి మీద నాన్ బేలబుల్ సెక్షన్ కింద అరెస్ట్ చేయాలని , ఒక దళిత బిడ్డ ఉన్నత స్థాయిలో కూర్చోవడం సహించలేక ఆధిపత్య దురాహంకారి రాకేష్ కిషోర్ ను దుశ్చర్యకు ఉసిగొలిపింది అన్నారు మరల ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కొమ్ము గణేష్ డిమాండ్ చేశారు కోట్లాది మంది ఆరాధ్య దైవమైన సమ్మక్క సార్లక్క ను కించపరుస్తూ మాట్లాడి హిందూ మతాన్ని కించపరిచన చినజీయర్ ను ఎందుకు ఏమన్నలేదు అని ప్రశ్నించారు..

# మా పాపను ఆదుకోండి... ఓ తల్లితండ్రుల ఆవేదన... కిడ్నీ ఇబ్బంది...

**రంగారెడ్డి అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నా పేరు పుష్పలత మా కుమార్తెకు కిడ్నీ ఇబ్బంది గత రెండేళ్లుగా వైద్యం కోసం మాశక్తిని మించి ఖర్చు చేశాము. ఇప్పటికీ అప్పులు తెచ్చి చికిత్స చేయిస్తున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,అయిన వాళ్ళు, స్నేహితుల సహాయంతో వైద్యం చేయిస్తూనే ఉన్నాం.. ఇప్పుడు బాగా సీరియస్ అయ్యింది. దయగల మనసున్న వారు సహాయం చేస్తారని ఆశిస్తున్నాము. దయచేసి మా పాప ప్రాణాలను కాపాడాలని తల్లిదండ్రులు తెలంగాణ ప్రజలను కోరుతున్నారు, మీ వంతు సహాయం కోసం ఈనంబర్ ని సంప్రదించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు ... ఫోన్ పే, కానీ గూగుల్ పే కానీ ఇదే నంబర్ కు ఉన్నాయని... :9494242655.





# తెలంగాణలో కొత్త పోలీసింగ్ విధానం..

డీజీపీ శివధర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..




**రంగారెడ్డి అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కొత్త పోలీసింగ్ విధానానికి రూపకల్పన చేస్తున్నామని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో న్యూ పోలీసింగ్ విధానం తీసుకువస్తామని ఇదీ తన లైన్ అని పేర్కొన్నారు. ఫెయిర్, ఫర్మ్, ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీసింగ్ చేపడతామని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేకంగా శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పోలీసులందరికీ దిశా నిర్దేశం చేశారు. నిష్పక్షపాత పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. నిర్భయంగా విధులు నిర్వహించడమే పోలీసుల లక్ష్యం కావాలని సూచించారు. బెదిరింపులు, ఒత్తిళ్లు, భయాలకు తలొగ్గకుండా రూల్ ఆఫ్ లా అమలు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే ఊరుకోబోనని డిజిపి హెచ్చరించారు. పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని చెప్పుకొచ్చారు. కేసు నమోదు నుంచి నేరస్థుడికి శిక్ష పడే దాకా పోలీసులు ప్రొఫెషనల్‌గా వ్యవహరించాలని ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి విషయంలో కఠినంగా ఉండాలని హుకుం జారీ చేశారు. రాష్ట్రంలో ప్రతి ఏడాది 800 హత్యలు జరిగితే.. రోడ్డు ప్రమాదాల్లో 8 వేలమంది చనిపోతున్నారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు..

# నేడే అంతర్జాతీయ బాలిక దినోత్సవం...

కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నేడుబాలికదినోత్సవం.తరమ్యాలు తరుముదాం. అక్టోబర్ 11అంతర్జాతీయ బాలికది నోత్సవం సందర్భంగా బాలిక దినోత్సవం జరపడం పరిపాటి గా మారింది. అయితే వారికి చట్టం కల్పించిన హక్కు లపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలి. మహిళల సంరక్షణకు పార్లమెంట్ చేసిన చట్టాలు కొన్నిటిని పరిశీలిద్దాం. వ్యభిచార నిరోధక చట్టం 1956, మహిళల అసభ్య ప్రదర్శన నిరోధక చట్టం 1986, మహిళలను కించపరిచే విధంగా అడ్వర్టైజ్మెంట్లు, బొమ్మలు రాతలు నగ్న చిత్రాలు మొదలైనవి ఈ చట్టం ద్వారా నిరోధించారు. సతినిరోధక చట్టం 1987, వరకట్న నిషేధ చట్టం 1961, వివాహానికి ముందు కానీ వివాహం తర్వాత కానీ మరెప్పుడైనా కానీ వరకట్నం ఇవ్వడం లేదా తీసుకోవడాన్ని ఈ చట్టం నిషేధిస్తుంది, గర్భ నిరోధక చట్టం 1971 ముస్లిం వివాహాల రద్దు చట్టం, 1939 తన వివాహాన్ని రద్దు చేసుకునే హక్కుని ముస్లిం స్త్రీలకు ఈ చట్టం అవకాశం కల్పిస్తుంది. విడాకులు పొందిన ముస్లిం మహిళా రక్షణ చట్టం 1939 భర్త నుంచి విడాకులు పొందిన ముస్లిం స్త్రీలకు కాపాడేందుకు ఈ చట్టం చేశారు. కుటుంబ న్యాయ స్థానాల చట్టం 1984 కుటుంబ తగాదాలను త్వరితగ తినపరిష్కరించేందుకు న్యాయ స్థానాలను ఏర్పాటు చేశారు. లీగల్ సర్వీసెస్ అథారిటీచట్టం మహిళా చట్టం ద్వారా రాజ్యం స్త్రీలకు ఉచిత న్యాయ సలహా అందిస్తుంది. హిందువు వివాహ చట్టం 1955 ప్రకారం హిందూ మహిళ వివాహ విడాకుల విషయంలో పురుషులతో సమాన హక్కులు కలిగి ఉన్నాయి. ఈ చట్టం ఏకపత్ని విధానం కొన్ని సందర్భాల్లో స్త్రీ తన భర్త నుంచి విడాకులు పొందేహక్కు కల్పిస్తుంది. కనీస వేతన చట్టం 1948 ప్రకారం లింగ వివక్ష ఆధారంగా స్త్రీలకు కనీస వేతనాన్ని పురుషులతో సమానంగా ఇవ్వాలి. గనుల చట్టం 1952 ప్రకారం గనుల్లో, ఫ్యాక్టరీ లో గనుల్లో పనిచేసే స్త్రీలలో సాయంత్రం ఏడుగంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య పనిచేయించరాకేదు. హిందూ వారసత్వ చట్టం 1956 ను 2005లో సవరించారు. ఈ చట్టం ప్రకారం మహిళలకు తమ తండ్రి ఆస్తిలో పురుషులతో సమాన హక్కు ఉంటుంది. క్రైస్తవ వివాహాలకు విడాకులకు సంబంధించిన అంశాలను 1872 ప్రకారం నిర్ణయించారు. సమాన వేతన చట్టం 1976 ప్రకారం స్త్రీ ,పురుషుల సమాన వేతనాన్ని ఇవ్వాలి. మాతృత్వ ప్రయోజనాల చట్టం 1961 ప్రకారం పని చేసే మహిళలకు ప్రసూతి ముందు ప్రసూతి అనంతరం కొన్ని ప్రత్యేక ప్రయోజనాలు కల్పించాలని ఈ చట్టం నిర్దేశిస్తుంది. గృహహింస నిరోధక చట్టం 2005 ప్రకారం ఎవరైనా కుటుంబ సభ్యులు స్త్రీల పట్ల లైంగిక వేధింపులు శారీరక మానసిక



మాటల ద్వారా వేధిస్తే ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది. క్రింద పేర్కొన్న చట్టాలలో స్త్రీల సంరక్షణకు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. రాష్ట్ర ఉద్యోగు ల భీమాచట్టం1948, ప్లాంటేషన్ లేబర్ యాక్ట్ 1951, కట్టుబానిసత్వ నిరోధక చట్టం 1976, భారత విడాకుల చట్టం 1989 ,జాతీయ మహిళా కమి షన్ చట్టం 1990 పని ప్రదేశా ల్లో లైంగిక వేధింపుల చట్టం 2013, ప్రైవేటు ప్రభుత్వ సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న మహిళలకు లైంగిక వేధింపుల నుంచి స్త్రీలకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది 2012లో వచ్చిన చట్టం 18 ఏళ్ల లోపు పిల్లలందరికీ లైంగిక వేధింపల నుంచి 18 ఏళ్లలో పిల్లలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది 12 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలికలపై అత్యాచారానికి పాల్పడే నిందితులకు కఠినమైన శిక్ష అమలయ్యేలా ఈ చట్టాన్ని రూపొందించారు. వారిపై అత్యాచారం పాల్పడ్డ దోష లకు మరణశిక్ష విధిస్తారు. అత్యాచారానికి పాల్పడిన వారికి జీవిత ఖైదుగా 10 సంవత్సరాల నుండి ఎడు సంవత్సరాలకు కఠినంగా శిక్షిస్తారు. పదహారేళ్లలోపు బాలికపై అత్యాచారం జరిపితే కనీసం 10 నుంచి 20 సంవత్సరాల వరకు జైలు జీవితం అనుభవించ వలసి ఉంటుంది. అత్యాచార కేసుల వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం రెండు నెలల కాల పరిమితిని విధించింది. అయితే ఈ చట్టం లో ప్రధానమైన లోపం లైంగికంగా గురైన స్త్రీ ఫిర్యాదు



చేయడానికి ముందుకు రావ ట్లేదు దీనివల్ల నిందితులు చట్టం నుంచి తప్పించుకు తిరుగుతున్నారు.భారతదేశం లాంటి దేశంలో గిరిజన ప్రాంతా ల్లో మారుమూల ప్రాంతాల్లో జరిగే సంఘటనలు బాహ్య ప్రపంచానికి తెలియటం లేదు. షీ టీం మొదలగు వాటి ద్వారా పోలీసు వారు మరింత చైతన్యం తేవాలి. ముఖ్యంగా పశుపవర్తనకు ప్రేరేపించే వెబ్సిరీస్ లు, యూట్యూబ్ ఛానల్స్, పత్రికలు టీవీలకు ప్రకటనలు ఇచ్చే కంపెనీలపై నిషేధం విధించాలి. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు మానవుడు పశు సంస్కృతికి లోబడిపోయినట్లుగా అనిపిస్తుంది. మనిషికి నైతికత హృదయ సంస్కారం ఇంటి నుండే మొదలవ్వాలి. స్త్రీ లేకుండే సృష్టి లేదు. అందుచేత స్త్రీల రక్షణ దేశ రక్షణ సమాజ రక్షణ అనే భావన విస్తృతం అవ్వాలి. చట్టాలు కన్నా మనిషి మంచి చెడుల విచక్షనే సమాజాన్ని రక్షిస్తుంది. పుత్రుడు ఎంతో పుత్రిక అంతే అనే భావం ఇంటి నుండే మొదలు అవ్వాలి.రాష్ట్ర మహిళ,జాతీయ మహిళ, మానవ హక్కుల కమిషన్లు బాలిక హక్కు లకు భంగం కలిగితే తక్షణ స్పందన రక్షణ అవసరం.

# తెలంగాణ బీసీల పట్ల ప్రేమలేని బిజెపి కేంద్ర ప్రభుత్వం

సిపిఎం జిల్లా కార్యదర్శి కందుకూరి చంద్రశేఖర్..

రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిన ఆమోదించని కేంద్ర ప్రభుత్వం..

రాష్ట్ర గవర్నర్ చేత కూడా ఆమోదం పొందకుండా అడ్డుకున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో ఉన్న బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలి లేదా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి 42% రిజర్వేషన్లు ప్రకటించ చేయాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం ఇవ్వడానికి సిద్ధంగా కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర బిజెపి నాయకత్వం రాష్ట్రం నుండి ఉన్న కేంద్ర బిజెపి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ఒప్పించాలని లేకపోతే ఈ రాష్ట్ర బీసీల అందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ని లేకుండా చేస్తే తప్ప 42 శాతం రిజర్వేషన్లు బీసీలు సాధించుకునే పరిస్థితి లేదనేది అర్థమైందన్నారు. కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే దిశగా బీసీలు రోడ్ల మీదకు వచ్చి పోరాటం చేయాల్సిన పరిస్థితిని కేంద్ర బిజెపి ప్రభుత్వం కల్పించింది కాబట్టి పోరాటం ద్వారా బీసీ రిజర్వేషన్లు సాధించుకోవాలనీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ద్వారా న్యాయపరమైన పద్ధతిలో కూడా బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు చూడాలన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్ గౌడ్ మోతిరాం నాయక్ కొత్త నరసింహులు తదితరులుగ్ పాల్గొన్నారు.

# అతివృష్టి వర్షాలు పడటం వలన రైతులకు సరిగా పంట పండక పోవడం.!!!

**మునుగోడు/గట్టుప్పల్ అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో రైతులు అరగోసలు. న్యూస్ అతివృష్టి వర్షాలు పడటం వలన. రైతులకు సరిగా.పంట పండక పోవడం. ఒక ఎత్తు అయితే పండిన పంటను కూడా. ఒక్క దగ్గర సమకూర్చుకోవడం కొరకు వ్యవసాయ చేసేవారు రోజువారి కూలీలు కూడా వ్యవసాయం చేసే వారికి భారంగా మిగిలిపోతున్నారు వారి దినసర కూలి. వారికి



నచ్చిన విధంగా డిమాండ్ చేస్తూ వ్యవసాయ పొలాల దగ్గరికి వచ్చి కూడా పత్తి తీయని పరిస్థితి రైతులకు వచ్చినది వారికి సరిపడి కూలి. 500.రవాణా. చార్జీలు 2000.ఇస్తేనే తీస్తామని. బెదిరించే దౌర్భాగ్యమైన పరిస్థితి వచ్చింది రైతులకు. దీనికి తోడుగా. కేంద్ర ప్రభుత్వం. %జజ×% రేటు 8200 గరిష్టంగా ప్రకటించినప్పటికీ. మిల్లులు ఓపెన్ కాక. సరిగా రేటు రాక. తడిచిన పత్తిని దళాల్లోకి అమ్ముకోవడం వలన రైతులకు. దళారులు బతికే పరిస్థితి. వారికి ఇష్టమైన రేటు రైతుల నుండి కొనడం వలన. దళారులు బాగుపడే పరిస్థితి వచ్చినది కానీ. రైతుల కష్టాలు చూసే నాథుడు లేదని వాపోతున్నారు.. వ్యవసాయ రైతులు భీమనపల్లి యాదయ్య వెల్మకన్య..

# సమాచార హక్కు చట్టం పారదర్శకంగా అమలు చేయాలి






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** సమాచార హక్కు చట్టం 2005 ని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్టిఐ 2005 వారోత్సవాలలో భాగంగా అన్ని జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు మరియు డివిజన్ ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల ఆర్టిఐ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆర్టిఐ చట్టం వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను మరియు చట్టం అమలు తీరు, ఆర్టిఐ చట్టంలో ఉన్న అంశాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో పారదర్శకత, జవాబుదారీ తనం ను పెంపొందించేందుకు ఆర్.టి.ఐ చట్టం తీసుకు తీసుకువచ్చారని ఆర్టిఐ చట్టం లక్ష్యాన్ని నెరవేర్చేలా అన్ని కార్యాలయాల పిఐఓ లు ప్రజలు అడిగిన సమాచారాన్ని ఎలాంటి దాపరికం లేకుండా నిర్ణీత సమయంలో నిర్ణీత పద్ధతిలో అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టిఐ చట్టం అమలును ఆర్టిఏ చట్టం మార్గదర్శకాలు ప్రకారం అమలు చేస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, జిల్లా అన్న కలెక్టర్ లోకల్ బాడీ చందర్ నాయక్, డిఆర్ఓ మధు మోహన్, ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, సెక్షన్ ఆఫీసర్స్, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పిఐఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం: మహిళలకు అవకాశాలు, ప్రభుత్వానికి సవాళ్లుగా మారింది





**కర్నూలు ప్రత్యేక ప్రతినిధి అక్టోబరు 10 (అఖండ భూమి న్యూస్) :** పట్టణం రాష్ట్ర ప్రభుత్వ ప్రయాణికుల సంక్షేమం కోసం తీసుకున్న మహిళలకు ఉచిత బస్సు సేవలు ఇప్పటికే అనూహ్యమైన ప్రభావం చూపించాయి. మహిళల ప్రయాణాల శాతం ఒక్కసారిగా పెరిగి, వారి స్వాతంత్ర్యం, సాధికారత పై గొప్పగా ప్రభావం చూపింది. కానీ ఈ సౌకర్యం ప్రభుత్వానికి ఎలా వాడివెళ్ళిపోతుంది? ఒకే ఒక్క నిర్ణయం రద్దీని, ఇబ్బందిని, ఆర్థిక భారం, అనేక సంక్లిష్టతలను కూడా తెచ్చిపెట్టింది.

**మహిళలకు స్వాతంత్ర్యం, సాధికారత**

సంక్షిప్తంగా చెప్పాలంటే, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సేవలు అందించడం ఒక పురోగతి. గతంలో ఎక్కువగా ఇంట్లోనే ఉండే మహిళలు, ప్రయాణాల విషయంలో నిరంతర ఇబ్బందులు ఎదుర్కొంటూ, ఆర్థిక భారం తీసుకునేలా ఉండేవారు. ఇప్పుడు, వారు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించడం, వారికి కొత్త అవకాశాలను అందిస్తోంది. ఉద్యోగాలు, విద్య, ఇతర కార్యక్రమాలకు వెళ్ళే మహిళల సంఖ్య క్షణం క్షణం పెరుగుతోంది. "ప్రపంచంలో ఒక మగపిల్ల వుంటే, అప్పుడు ఓ మహిళ కూడా స్వేచ్ఛగా రహదారిలో తిరుగుతుంది" %-% ఈ భావన ఇప్పుడు నిజమైంది.

**ప్రభుత్వానికి ఎక్కడికెళ్లాలి?**

ఈ పథకంతో పాటు వచ్చిన కొత్త సమస్యలు, సమన్వయ సవాళ్లను కూడా ప్రభుత్వం పరిగణనలో తీసుకోవాలి. ఎక్కువ సంఖ్యలో మహిళలు ప్రయాణించడంతో, రూట్లు, బస్సుల రద్దీ, సీట్లు పూర్తిగా నిండిపోతున్నాయి. పురుష ప్రయాణికుల కోసం సీట్లు అందించడంలో సమస్యలు తలెత్తుతున్నాయి. ఇతర సమాజ వర్గాలకు ఇబ్బందులు వచ్చాయేమో అన్న ప్రశ్నను కూడా పుట్టిస్తోంది. ముఖ్యంగా పీక్ టైములో, బస్సులో నిలబడటం, ప్రయాణం చేసే వ్యక్తులకు మరింత కష్టం అవుతుంది.

**ప్రభుత్వానికి ఆర్థిక ప్రభావాలు**

ప్రస్తుతం, ఈ ఉచిత సేవల కోసం ప్రభుత్వానికి నష్టాలు కాగలవు. బస్సుల టికెట్ అమ్మకాలు తగ్గిపోవడం, పెరిగిన డిమాండ్ కారణంగా అదనపు బస్సులు అవసరం, ఆర్థిక భారం పెరగడం %-% ఇవన్నీ పథకానికి కొంతకాలంలో దూరంగా సమస్యలు గా మారవచ్చు.

**నిర్ణయం ఏ దిశలో?**

ప్రభుత్వం ఈ సమస్యలపై దృష్టి పెట్టి, ఈ సేవలను మరింత ప్రభావవంతంగా మార్చడానికి చర్యలు తీసుకోవాలి. అదనపు బస్సుల ఏర్పాటు, పీక్ టైం మేనేజ్మెంట్, పరిష్కారాలను హేతుబద్ధంగా అమలు చేస్తే, ప్రయాణికుల ఆనందం, సౌకర్యం పరిరక్షించబడుతుంది. ముఖ్యంగా, ఉచిత ప్రయాణాలు కేవలం ఒక ఆర్థిక పథకం కాదు, మహిళల సాధికారత కేవలం ఆర్థిక ప్రయోజనాలకే పరిమితం కాదు. పథకం అన్ని వర్గాల ప్రయోజనాలు పరిగణనలోకి తీసుకుని పురుషులకు కూడా ఉచితంగా ప్రతిపాదించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మొత్తం: ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రభుత్వానికి, మహిళలకు ఎంతో ఉపకారపడినప్పటికీ, అది సవాళ్లతో కూడి ఉంటుంది. మార్పులు, సవాళ్లకు సరైన సమాధానాలు ఉంటే, ఇది సమాజానికి గొప్ప ప్రయోజనాన్ని కలగజేస్తున్నట్లు అన్ని వర్గాల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఓటు చోరీ పేరిట కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణ

**శంఖవరం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** మండలకేంద్రమైన శంఖవరం గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇ%శీ%ఛార్జ్ నీరుకొండ సత్యనారాయణ, విస్తృతంగా పర్యటించారు. రాహుల్ గాంధీ



పిలుపుమేరకు శుక్రవారం శంఖవరం గ్రామంలో ఓట్ చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యన్నారాయణ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కుగా పేర్కొన్నారు, ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడం అని ఈ సందర్భంగా తెలిపారు. దీనిపై రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని, భాజపా తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణిచివేయాలని చూస్తుందని విమర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శికంగా ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్ ఎస్ ఎల్ చైర్మన్ మెయ్యటి సూర్యప్రకాశరావు, శంఖవరం మండల అధ్యక్షులు శంఖవరం మండల అధ్యక్షులు కమ్మిలి భీమరాజు, ఎస్ ఎస్ ఎల్ మండల అధ్యక్షులు సిద్ధాంతపు ఏసు రత్నం, చోడిశెట్టి సత్యనారాయణ, కన్వీనర్ దిమ్మల చక్ర రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# బేటి బచావో - బేటి పడావో బాలికలను రక్షిద్దాం- బాలికలను చదివిద్దాం





**చెరుకుపల్లి అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కావూరు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు నిర్వహించటం అయినది ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్ల లను రక్షించుకుందాం అనే విషయముపై డిబేటు ఎస్సే రైటింగ్ నిర్వహించి బహుమతి ప్రధానం చేయటం జరిగినది ఈ కార్యక్రమానికి కావూరు సర్పంచ్ సిహెచ్ జ్యోతి హై స్కూల్ హెచ్ఎం సిహెచ్ వనజాక్షి హెల్త్ ఎడ్యుకేటర్ హెచ్ వి ఐసిడిఎస్ సూపర్వైజర్ కెవి సుబ్బమ్మ ధనలక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు స్కూలు స్టాఫ్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జీఎస్టీ పై కరపత్రాల ద్వారా వివరిస్తున్న సర్పంచ్ గొల్లపల్లి గంగరాజు

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల సరుగుడు గ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ గొల్లపల్లి గంగరాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి జీఎస్టీ పై తగ్గిన వస్తువులపై ప్రజలకు వివరించడం జరిగింది . అనంతరం ఎనర్జీ ఎస్ సివిల్ సప్లై వ్యవసాయ శాఖ మరియు వెలుగు డ్వాక్రా గురించి గ్రామసభలో చర్చించుకోవడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సరుగుడు ఉపసర్పంచ్ బండి శివరామకృష్ణ టిడిపి ఉపాధ్యక్షులు సంకపల్లి నూక రత్నం ఉపాధ్యక్షులు బాలరాజు వార్డ్ మెంబర్స్ నాగమణి సింహాద్రి పంచాయతీ కార్యదర్శి రవికుమార్ ఆశ కార్యకర్తలు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# వెలుగు వివోఏల సమస్యలు పరిష్కరించాలి



**చింతూరు అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** చింతూరు మండల వెలుగు వివోఎలా మండల మహా సభ కీ వివోఎలా నాయకులు గొర్రె లక్ష్మయ్య అధ్యక్షతన చింతూరు లో మహాసభ నిర్వహించారు .ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ రంపచోడవరం



జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ వెలుగు వివోఎలా సమస్య లు కూటమి ప్రభుత్వం పరిష్కరించాలి. వివోఏలకు 5 జి స్మార్ట్ ఫోన్లు ఇవ్వాలి. పని భారాన్ని తగ్గించాలి. హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలి. కనీస వేతనం అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి వివోఏలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. అనంతరం వెలుగు వివోఎలా యూనియన్ నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బంగారు కొండ. కార్యదర్శిగా గొర్రె లక్ష్మయ్య. కోశాధికారిగా కుర్సం రాధా. వీరితో పాటు మరో ఎనిమిది మందిని మండల కమిటీలో ఎన్నుకోవడం జరిగింది. ఈ మండల మహాసభలో చింతూరు సీఐటీయూ మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్ పాల్గొన్నారు

# పార్టీ కార్యకర్తల కోసం దేనికైనా సిద్ధం

గాదె మధుసూధన రెడ్డి



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** చిన్నగంజాం తమ పార్టీ అధినాయకుని దుర్భాషలాడిన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దిష్టి బొమ్మ దహనం చేసిన కేసులో కోర్టు బెయిల్ మీద ఉన్న నియోజకవర్గ పంచాయితీ రాజ్ అధ్యక్షులు ఆసోది బ్రహ్మారెడ్డి మరో 17 మంది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చిన్నగంజాం లోని బ్రహ్మారెడ్డి నివాసం వద్ద వారిని కలసి మాట్లాడి,పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించి పరామర్శించిన పర్చూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి ఈ కార్యక్రమం లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు వివిధ హోదాలలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన జీఎస్టీ విధానంతో సామాన్య ప్రజలకు ఊరట... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ పై ఎగ్జిబిషన్ స్టాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణలతో సామాన్య ప్రజలకు మేలు కలుగుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కమర్షియల్ టాక్స్ కేవీ లక్ష్మీ ప్రసన్న అసిస్టెంట్ కమిషనర్ నిర్వహించిన కార్యక్రమంలో విజయ ఎంటర్ప్రైజెస్, శరవణ మొబైల్స్ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ జీఎస్టీ నూతన సంస్కరణల ద్వారా చేకూరే ప్రయోజనాలనుఏ వస్తువుపై ఎంత రేటు జీఎస్టీ తగ్గిందో అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జివిస్టి స్లాబులు తగ్గింపుతో నిత్యవసరాలు వస్తువుల, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్, ధరలతో పాటు, సామాన్య ప్రజలకు సైతం ప్రయోజనం చేకూరేలా జీఎస్టీ రేట్లు తగ్గించారన్నారు. జివిస్టి సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయమని నెహ్రూ పేర్కొన్నారు. జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కలిగేలా అవగాహన సదస్సులు, ర్యాలీలు చేపడుతున్నామన్నారు. జీఎస్టీ 2.0 తో రాష్ట్ర ప్రజలకు 8 వేల కోట్ల మేర ఆదా అవుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు నియోజకవర్గ వ్యాప్తంగా జీఎస్టీ పై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, వెలుగు సిడిపిఓ పూర్ణిమ, ఎంపీడీవో చంద్రశేఖర్, జగ్గంపేట సెక్రెటరీ శివ, జీఎస్టీ ఆఫీసర్ రాజా, ఏఈఓ టీవీ శివరామరావు, ఏపీవో రమణ కుమార్, విజయ ఎంటర్ప్రైజెస్ శ్రీను, బత్తిన మోహన్ ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జోగిపాలెం బైపాస్ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

నర్సీపట్నం జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పల దొరబాబు




**నర్సీపట్నం అనకాపల్లి జిల్లా అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో 14 వ వార్డు జోగి పాలెం నుండి బలిఘట్టం వెళ్లే బైపాస్ రోడ్డును త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని జనసేన పార్టీ నర్సీపట్నం సీనియర్ నాయకులు అప్పన్న దొరబాబు అధికారులను కోరారు. జోగిపాలెం నుండి బలి ఘట్టం వెళ్లే రహదారి కురుస్తున్న వర్షాలకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారని నా ప్రాంత ప్రజలు అప్పన్న దొరబాబు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో బుధవారం నర్సీపట్నం జనసేన పార్టీ టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్ తో పాటు సంబంధిత అధికారులను గుంతలు పడిన రహదారి వద్దకు తీసుకువెళ్లి చూపించి ప్రజలు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. త్వరితగతిన ఈ రహదారి గుంతలను పూడ్చి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మారిశెట్టి రాజా, తాతబాబు, సమిరెడ్డి కిరణ్, పోతుల గణేష్, సుకల నాని, లోకారపు ఈశ్వర్, చల్లా చిట్టిబాబు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు

## అఖండ భూమి కథనానికి స్పందించిన ఆర్టీసీ ఆర్ఎం

అఖండ భూమి కథనంతో ప్రజలసమస్య పరిష్కారం

ప్రతి క్షణం ప్రజల పక్షం అఖండ భూమి తెలుగు దినపత్రిక

ప్రశ్నించడమే అఖండ భూమి తెలుగు దినపత్రిక నైజం

ప్రజల సమస్య పరిష్కారానికై అఖండ భూమి తెలుగు దినపత్రిక కృషి

అఖండ భూమి తెలుగు దినపత్రిక కథనంపై ప్రజల హర్షం వ్యక్తం



AKANDA BHOOMI RNI : APTEL/2022/84042
అఖండ భూమి
epaper.akhandabhoominews.com
09 Aug 2025 - Page 7
పుల్లలచెరువు నుంచి హైదరా బాద్ కి బస్సు నడపాలి
పుల్లలచెరువు నుంచి ఎర్రగొండపాలెం కి 8 గంటలకు ఒక బస్సు నడపాలి

**పుల్లలచెరువు అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అఖండ భూమి సంచలన దినపత్రికలో సెప్టెంబర్ 8న పుల్లలచెరువు నుంచి హైదరాబాద్ కి బస్సు నడపాలని శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆర్టీసీ ఆర్ ఎం ఉన్నతాధికారులు వెంటనే స్పందించారు. ఆ కథనంలో ప్రస్తావించిన సమస్యను పరిష్కరించి పుల్లల చెరువు నుంచి హైదరాబాద్ కి రాత్రి 11 గంటలకి బస్ నడపడం జరుగుతుంది. త్వరలోనే హైదరాబాదు నుంచి పుల్లలచెరువు కి బస్ సౌకర్యం కూడా ఉంటదని ఆర్టీసీ ఆర్ ఎం తెలియజేశారు. దీంతో పుల్లలచెరువు ప్రజలు ఏ ఇబ్బంది లేకుండా సంతోషాలతో ఆన్లైన్ లోనే టికెట్లు బుక్ చేసుకొని ప్రయాణం చేయడం జరుగుతుంది. గ్రామస్తులు స్పందనకు సంతోషంతో వ్యక్తం చేస్తూ ఎన్నో ఎలాగా సౌకర్యం లేని బస్ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన అఖండ భూమి దినపత్రికకు గ్రామ ప్రజలందరూ కృతజ్ఞతలు తెలిపారు.

## దీపావళి సామాగ్రి అమ్మే షాపులకు షరతులు .



**జి.మాడుగుల. అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** మండలంలో దీపావళి సామానులు అమ్మే వారికోసం ప్రత్యేక షరతులు వర్తిస్తాయి అని జి.మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు తెలిపారు . బాణసంచా విక్రయాలు, నిల్వలు, తయారీ చేపట్టే వారు ఈ క్రింది ముఖ్య సూచనలు తప్పక పాటించాలి. బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలు చేసే వారి వద్ద తప్పనిసరిగా అనుమతులు కలిగి ఉండాలి.బాణసంచా గోడౌన్లు, షాపులు, తయారీ కేంద్రాలు నివాస ప్రాంతాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలి అని సూచించారు. ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు అన్నింటిని తప్పనిసరిగా పాటించాలి అన్నారు. దురదృష్టవసాత్తు అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ప్రతీ దుకాణం వద్ద తగినంత పొడి ఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో ఉండాలి. మైనర్లును బాణసంచా నిల్వ, తయారు, విక్రయాలు చేసే కేంద్రాల వద్ద పనుల్లో పెట్టుకొనరాదన్నారు. లైసెన్సు కలిగివ్ను విక్రయదార్లు లైసెన్సు లేని వ్యాపారులకు బాణాసంచా విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవిస్తే, దానికి లైసెన్సు దారులే పూర్తి బాధ్యత వహించాలన్నారు. అనుమతి పొందిన దుకాణదారులు అధికారులు సూచించిన సమయం వరకు మాత్రమే విక్రయాలు నిర్వహించాలన్నారు. మండలంలో ఎక్కడైనా ఎవరైనా రహస్యముగా మందు గుండు సామాగ్రి తయారు చేస్తున్నట్లు గాని, నిల్వ ఉంచినట్లు గాని తెలిసిన యెడల, డయల్ 112 కాల్ ద్వారా జిల్లా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రతి షాపు యజమాని ఈ షరతులు వర్తిస్తాయి సి ఐ శ్రీనివాస్ రావు అన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక రావులమ్మ నగర్ లోని తన కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల నుంచి శుక్రవారం వినతులు స్వీకరించారు. ఈ వినతదులపై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామానికి చెందిన గదుల వీరబాబు తన తండ్రి అప్పారావు ప్రమాదవశాస్తు చనిపోయాడని ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారంలో ఏదో ఒక రోజు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పీలా మహేష్, పెనుమర్తి భాస్కరరావు కార్యక్రమంలో కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## జగ్గంపేట దేవి సెంటర్ లలిత భువనేశ్వరి దేవి అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నదానం

లలిత భువనేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** స్థానిక దేవి సెంటర్లోని లలిత భువనేశ్వరి దేవి అమ్మవారి ఆలయం వద్ద శరన్నవరాత్రుల సందర్భంగాభారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఆలయ కమిటీ చైర్మన్ నాళం సూరిబాబు, తాండ్రోతు వెంకట రమణ,ఇమ్మెళ్ల రాంబాబు, వైబోగుల కొండబాబు యాదవ్,విజయ ఎంటర్ప్రైజెస్ శ్రీను, ఇమ్మేళ్ల ల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## దోనలంక గ్రామంలో తాటి ఆధారిత ఉత్పత్తులపై అవగాహను స్వయం ఉపాధి మార్గాలకు రైతులు, మహిళలకు ప్రేరణ




**రంపచోడవరం, అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవిపట్నం మండలం, పాముగండి పంచాయతీ పరిధిలోని దోనలంక గ్రామంలో ఈ నెల 10 అక్టోబర్ 2025న తాటి ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శివరెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తాటి పంటల ద్వారా స్వయం ఉపాధి సాధ్యమని, తాటి పండ్లు, తేగా, నీరా వంటి సహజ వనరుల వినియోగం ద్వారా గ్రామీణ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు వివరించారు.

**తాటి ఉత్పత్తుల ప్రాముఖ్యతపై అవగాహన**

ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తాటి నీరా సేకరణ, తాటిబెల్లం తయారీ, తాటి తాండ్ర తయారీ విధానాలపై అవగాహన కల్పించబడింది.

తాటి పండ్లను సేకరించి వాటి నుండి జ్యూస్ తీసే విధానం, ఆ జ్యూస్‌ను ఉపయోగించి తాటిబెల్లం, తాండ్ర తయారుచేసే దశలను ప్రత్యక్షంగా చూపించారు. ఈ ఉత్పత్తులు సహజమైన ఆరోగ్య పానీయాలు మాత్రమే కాకుండా, గ్రామీణ మహిళలకు ఆర్థికంగా లాభదాయకమైన స్వయం ఉపాధి మార్గాలు అని వివరించారు.

**తాటి తేగా ఆధారంగా బిస్కెట్ తయారీపై శిక్షణ**

తాటి తేగా ద్వారా బిస్కెట్లు, ఇతర విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీపై కూడా చర్చ జరిగింది. స్థానికంగా ముడిసరకులు, పరికరాలు అందుబాటులో ఉంటే వీటిని గ్రామీణ స్వయం ఉపాధిగా అభివృద్ధి చేసుకోవచ్చని నిపుణులు సూచించారు. ఇలాంటి ఉత్పత్తుల మార్కెటింగ్ సదుపాయాలు కల్పించుటకు స్థానిక సంస్థలు ముందుకు రావాలని సూచించారు. తాటి తాండ్రకు మార్కెట్ విలువ ు కిలోకు రూ.200 వరకు తాటి తాండ్రకు ప్రస్తుతం కిలోకు రూ.200 వరకు ధర లభిస్తోందని కార్యక్రమంలో తెలియజేశారు. ఇది రైతులు మరియు మహిళా సంఘ సభ్యులకు లాభదాయకమైన మార్గమని పేర్కొన్నారు. తదుపరి ప్రణాళిక ఈ కార్యక్రమం అనంతరం ఎంపిక చేసిన 20 మంది రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. తద్వారా వారు తాటి ఉత్పత్తుల తయారీలో నైపుణ్యాన్ని పొందడంతో పాటు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తారని అధికారులు పేర్కొన్నారు.

## ఈనెల 12వ తేదీ ప్రజాభిమాని కాళ్ల దొంగబాబు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం

ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్




**కాకినాడ జిల్లా జగ్గంపేట, కిర్లంపూడి అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రజాభిమాని స్వర్గీయ కాళ్ల దొంగబాబు విగ్రహవిష్కరణ కార్యక్రమం అక్టోబర్ 12వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కిర్లంపూడి గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఏర్పాటు చేసిన విగ్రహాన్ని జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహణ ఆవిష్కరిస్తారు. అనంతరం విందు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాళ్ల దొంగబాబు రాజకీయ వారసుడు కాళ్ళ వెంకటేష్ అన్నారు. జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ లకు జగ్గంపేట రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆహ్వాన పత్రాలు అందించి ఆహ్వానం పలికిన విగ్రహావిష్కరణ ఆహ్వాన కమిటీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కిర్లంపూడి మండలంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించి ప్రజల యొక్క అభిమానాన్ని సొంతం చేసుకుని ప్రజాభిమానిగా గుర్తింపు పొందిన స్వర్గీయ కాళ్ళ దొంగబాబు విగ్రహావిష్కరణ చేయడం చాలా ఆనందంగా ఉందని కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ చదరం చంటిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ పాఠంశెట్టి మురళీకృష్ణ, కాళ్ల దొంగబాబు కుమారులు పాల్గొన్నారు.


## తామరపల్లి గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం ఘనంగా

పాఠశాల పరిశీలనలో పిల్లల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్న వంశి కుంజం




**రంపచోడవరం, అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ పరిధిలోని తామరపల్లి గ్రామంలో డ్రై డే%-%ఫ్రైడే కార్యక్రమాన్ని ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యుడు వంశి కుంజం ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో యాంటీ లార్వా మందు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వంశి కుంజం మాట్లాడుతూ, "మన తామరపల్లి గ్రామం నుంచి కుంజం అబ్బాయి దొర ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో ఎంపిక కావడం గర్వకారణం. ఆయన మార్గదర్శకత్వంలో గ్రామంలోని రైతులందరూ సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, దానివల్ల ఆరోగ్యకరమైన పంటలు మరియు భూమి ఉరుసు పెరుగుతాయని" తెలిపారు. తరువాత అనంతపురం పాఠశాలను పరిశీలించిన ఆయన, విద్యార్థుల విద్యా, ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. పాఠశాల భోజనాన్ని కూడా పరిశీలించి, పిల్లలకు ఇచ్చే గుడ్లు పాడైపోవడం గమనించారు. "ఇలాంటివి ఎట్టి పరిస్థితుల్లో పిల్లలకు ఇవ్వకూడదు," అని సిబ్బందికి సూచించారు. ఈ విషయం పై నివేదికను మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్తానని వంశి కుంజం తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసా ఉపాధ్యక్షుడు కంగల వేమన్న, ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి ఫాండు, సచివాలయం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ అధికారులు ఆనంద్, వీరమణి, గ్రామస్తులు చిరంజీవి, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానంలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం కృత్తికా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామి వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి. కార్యనిర్వహణాధికారి ఉత్తర్వుల మేరకు శ్రీశైలదేవస్థానం వారి ద్వారా జారీ చేయడం జరిగింది

## 32 మందిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు కొట్టివేత.

**ఆలమూరు, అక్టోబర్ 10(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం గుమ్మిలేరులో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో 32 మందిపై పెట్టిన అభియోగం రుజువు కాకపోవడంతో శుక్రవారం కేసును కొట్టివేస్తూ రాజమహేంద్రవరం ఎస్సీ,ఎస్టీ కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారు. 2017 అక్టోబర్ నెలలో ఆలమూరు మండలం గుమ్మిలేరులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం ఏర్పడడంతో ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అప్పటి ఎస్సై శేఖర్ బాబు విచారణ చేసి ఇరువర్గాలపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసుల్లో ఆరు నెలల క్రితమే ఒక వర్గానికి చెందిన కేసు కొట్టి వేయడం జరిగింది. మరో కేసులో గుమ్మిలేరుకు చెందిన 38 మందిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. దీనిలో ఆరుగురు మృతి చెందడంతో ఈ కేసులో 32 మంది మిగిలారు. గత ఎనిమిది సంవత్సరాలుగా వాయిదాలు జరుగుతూ ఉండగా శుక్రవారం పూర్తి విచారణ అనంతరం 32మందిపై పెట్టిన అభియోగం రుజువు కాకపోవడంతో కేసును కొట్టివేస్తూ రాజమహేంద్రవరం ఎస్సీ,ఎస్టీ కోర్టు న్యాయమూర్తి సాయి సునందతీర్పు వెల్లడించినట్లు ఈ కేసులో న్యాయవాదులుగా ఉన్న ఎస్ఎస్ ప్రకాష్ రావు, నా మన సీతారాం లు తెలిపారు.

## మాన్యవర్ , సహబ్ కాన్షీరామ్ కాన్షి రామ్ వర్ధంతి అక్టోబర్ 9 స్థానిక గోకవరం బస్టాండ్ అంబేద్కర్ భవన్లో అక్టోబర్ 9 కాన్షిరాం వర్ధంతి వేడుకలు




**రాజమహేంద్రవరం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఘనంగా జరిగాయి బీఎస్పీని నగరంలో వార్డుల వారీగా ఇన్చార్జిలను నియమించి బలోపేతం చేయాలి..... బీఎస్పీ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం సంపదరావు.ఈ కార్యక్రమానికి బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పట్నాల విజయ కుమార్, అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో ముఖ్య అతిథులు గడ్డం సంపద రావు బహుజన సమాధి పార్టీ బహుజన సమాజ్ పార్టీని స్థానికంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని రాజమహేంద్రవరం పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలలో స్థానికంగా పార్టీ బలోపేతం చేయాలని వార్డు స్థాయి ఇంచార్జిలను నియమించి పార్టీని కిందిస్థాయి నుండి బలోపేతం చేయాలని జిల్లా నాయకత్వం నకు సూచించారు కార్యదర్శి, డాక్టర్ కే వెంకటరమణ బహుజన వాది బీఎస్పీ ఇన్చార్జ్ పరమట గణేశ్వరరావు ఆనంద్ మాస్టర్ బిఎస్పి జిల్లా అడ్వైజర్, డీఎస్పీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిత్రా రాజు నక్క వెంకటరత్నరాజు చీఫ్ జిల్లా సెక్రెటరీ, ఈ కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చి కాన్షిరామ్ గారు సేవలను కొనియాడారు, వారి చిత్రపటాలకు పూలమాలతో సత్కరించారు అనంతరం కార్యక్రమంలో ఆయన ఆశయాలను సభముఖంగా కొని ఆడారు, వర్ధంతి కార్యక్రమంలో మొదటిగా కాన్సిరామ్ 15 మార్చ్ 1934 రాంనగర్ పంజాబ్, బ్రిటిష్ ఇండియా కవాష్ పూర్ సమీపంలో సికు కుటుంబంలో జన్మించారు, కాన్సిరామ్ పూణేలోని ఎక్స్ప్లోజివ్ అండ్ డెవలప్మెంట్ లేబరేటరీల కార్యాలయంలో పనిచేశారు మొదటిసారి కుల వివక్ష తను అనుభవించారు, కాన్షిరాం బిఆర్ అంబేద్కర్ మరియు అతని తత్వశాస్త్రము నుండి బలంగా ప్రేరణ పొందారు, 1971 లో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఓబీసీ మరియు మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ను స్థాపించారు, మాన్యవర్ , సహబ్ కాన్షీరామ్ అని కూడా పిలుస్తారు, అతను భారతదేశంలోని కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్న అంటరాని సమూహాలతో సహా వెనుకబడిన లేదా దిగువ కులాల బహుజనుల అభ్యున్నతి మరియు రాజకీయ సమీకరణ కోసం పనిచేసిన ఒక భారతీయ రాజకీయవేత్త మరియు సామాజిక సంస్కర్త గోదావరి జిల్లా అధ్యక్షులు పట్నాల విజయకుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 15నుండి ప్రతీ గ్రామంలో పల్లె పల్లెకు బీఎస్పీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. పార్టీ ను అట్టడుగు స్థాయినుండి బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలియచేశారు. 2001లో, అతను బి.ఎస్.పి నాయకత్వాన్ని తన అనుచరురాలు మాయావతికి అప్పగించాడు, ఆమె ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాలుగు పర్యాయాలు పనిచేసింది . చివరిగా ఆయన మరణించిన తేదీ 9 అక్టోబర్ 2006 న్యూఢిల్లీ భారత దేశంలో కన్నుమూశారు, ఈ కార్యక్రమంలో కొండపల్లి సూరిబాబు కొత్తపల్లి శేఖరు అబ్బులు నెల్లి కళ్యాణ్ మునీంద్ర తదితరులు పాల్గొన్నారు,

## శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా అనూరాధాదేవి మరియు వారి బృందం, హైదరాబాద్ వారిచే భక్తిరంజని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భక్తిరంజని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణనాయక, జయ జయ శుభకర, నమోభూతనాథా, అఖిలాండేశ్వరి, శివ శివ శంకరా,శంభో శంకరా గౌరీవర,అయిగిరినందిని, పశుపతి హృదయేశ్వరి తదితర గీతాలను డా. అనురాధాదేవి, ఇందు, వికాస్, సురేష్,సుశీల,వీణ తదితరులు ఆలాపించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. కార్యనిర్వహణాధికారి ఉత్తర్వుల మేరకు శ్రీశైలదేవస్థానం వారి ద్వారా జారీ ఛెయబడుతుంది,,,

# అంబేద్కర్ ని అవమానించిన వారికి ఉరిశిక్ష విధించాలి

## అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చడం రాజ్యాంగాన్ని కాల్చడమే

అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన ఘటన

ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్.

కొవ్వూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు.





**రాజమహేంద్రవరం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** గత గురువారం రాత్రి చిత్తూరు జిల్లా దేవళం పేట గ్రామంలో వైయస్సార్ సిపి కి చెందిన దుండగులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి. ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి కాల్చివేసిన సంఘటన చోటు చేసుకోవడం శోచనీయం, అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన ఘటన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చదానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీ నిర్వహించి భారీ ఎత్తున టిడిపి శ్రేణులు ఎస్సీ సెల్ విభాగం వారు రాజమండ్రి పుష్కరాల రేవు నుంచి ర్యాలీగా బయలుదేరి స్థానిక గోకవరం బస్టాండ్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పాలాభిషేకం చేసి గజమాలలతో ఆయన్ని సత్కరించమన్నారు,అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన ఘటన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ చిత్తూరు జిల్లాలో దేవళంపేటలో దుండగులు అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించి ప్రజాస్వామ్యానికి మచ్చను మిగిల్చారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ సిద్ధాంతాల పరిరక్షణలో ఎల్లప్పుడూ ముందుండే తెలుగుదేశం పార్టీ, సమాజంలో శాంతి, సామరస్యాన్ని భంగం చేసే ఇటువంటి చర్యలను ఎంతమాత్రం సహించదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దళితుల ఆత్మగౌరవాన్ని వీధిపాలు చేస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కపట నాటకాలతో జాతి సమైక్యతను దెబ్బతీస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. దళితుల హక్కుల కోసం పోరాడిన రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ను అవమానించిన వారిని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదన్నారు. నిందితులను మాత్రమే కాదు వారి వెనక ఉన్న సూత్రధారులను కూడా అరెస్టు చేసి శిక్షించాలన్నారు. దేశ పటిష్టతకు బలమైన రాజ్యాంగం అందించి, దళితుల హక్కుల కై పోరాడిన నాయకుడిగా దేశ ప్రజల మనసులను గెలిచిన అంబేద్కర్ గొప్పతనాన్ని చిల్లర పనులతో చెరపలేరన్నారు నా ఎస్సీలు నా ఎస్టీలు అన్న జగన్ మోహన్ రెడ్డి పూర్తిగా కూడా దళిత వ్యతిరేకి , డాక్టర్ సుధాకర్ ని చంపిన దళిత బిడ్డని సుబ్రహ్మణ్యం ఎమ్మెల్సీ డెలివరీ చేసిన సంఘటన, చంద్రబాబు నాయుడు దళితులకు ఇచ్చినటువంటి 27 రకాల స్కీములు కూడా రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డి దళితులకు వ్యతిరేకం జగన్మోహన్ రెడ్డి ఈరోజు అంబేద్కర్ కు జరిగిన అవమానం దళిత జాతికే అవమాన పరిచినట్టు అని మేము భావిస్తున్నాం, విగ్రహం కూల్చిన వారి మీద దేశద్రోహం కేసు పెట్టాలి అరెస్టు చేయాలి, గడిచిన ఐదు సంవత్సరాలలో అంబేద్కర్ రాజ్యాంగం కాక పులివెందుల రాజ్యాంగం అమలు చేస్తూ ప్రజలకు ద్రోహం చేశాడు జగన్మోహన్ రెడ్డి, అంబేద్కర్ అవమానపరిచిన వారిని ఉరిశిక్ష వేయాలని ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమా కుమార్ మరియు కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, ముప్పిడి వెంకటేశ్వరరావు టిడిపి కార్యకర్తలు ఎస్సీ సెల్ విభాగం, టిడిపి మహిళా విభాగం కూటమి నాయకులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించాలి





- చంద్రబాబు తీసుకొచ్చిన పి4 ఉద్దేశ్యం కూడా ఇదే
- లబ్దిపొందినవాళ్లు భవిష్యత్తులో పదిమందిని ఆదుకోవాలి
- సామాజిక బాధ్యత గల పార్టీ టిడిపి
- టిడిపి కుటుంబ సభ్యుల ఔదార్యం అభినందనీయం
- ఇంజనీరింగ్ విద్యార్థికి లాప్ టాప్ బహుకరణ
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** దాతలు ముందుకొచ్చి ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. శశి ఇంజనీరింగ్ కాలేజీలో థర్డ్ ఇయర్ చదువుతున్న వి శివప్రియకు ఆదిరెడ్డి కుటుంబం, అలాగే తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సహకారంతో లాప్ టాప్ ను ఎమ్మెల్యే వాసు తన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శివప్రియకు లాప్ టాప్ అవసరమని చెప్పడంతో టిడిపి కుటుంబ సభ్యులు స్పందించి అందజేశారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు తాము చేస్తున్నప్పటికీ, వనరుల సర్దుబాటు కారణంగా అందరికీ సేవలు అందించలేకపోతున్నామని అన్నారు. అయితే టిడిపి కుటుంబ సభ్యులు కూడా ముందుకొచ్చి ఇలాంటి వారికి సాయం అందించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చిన పి4 ఉద్దేశ్యం కూడా ఇదేనని ఎమ్మెల్యే వాసు అన్నారు. ముఖ్యమంత్రి పిలుపుని అందుకుని ప్రతిభగల విద్యార్థులను ఆదుకోడానికి దాతలు ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. అయితే ఈవిధంగా సాయం పొందినవాళ్లు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లిన తర్వాత పదిమందిని ఆదుకునే విధంగా తయ్యారవ్వాలని ఎమ్మెల్యే వాసు సూచించారు. ఆవిధంగా ఉన్నత స్థానానికి వెళ్తే అందరికీ ఆనందమేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ సామాజిక బాధ్యత గల పార్టీ అని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేసారు. చేసే ప్రతి కార్యక్రమంలో కూడా ఒక అర్థం ఉంటుందని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో పి4 పిలుపును అందుకుని రాజమండ్రిలో ఒక విద్యార్థినికి లాప్ టాప్ టీడీపీ కుటుంబ సభ్యులు అందించారని ఆయన పేర్కొంటూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ తరపున కూటమి తరపున చేయనున్నట్లు ఆయన చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ తమ భవానీ చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రతిఏటా పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడంతో పాటు క్రీడాకారులకు అవసరమైన క్రీడా పరికరాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే పేద ప్రజలకు వైద్య సహాయం నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరుగుతొందన్నారు. భవిష్యత్తులో కూడా తమ ట్రస్ట్ కార్యకలాపాలను మరింత విస్తరించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాశీ నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, ద్వారా పార్వతి సుందరి, శివా రెడ్డి, కనకాల రాజా, దుత్తరపు గంగాధర్, అగురు ధన్ రాజ్, కప్పల వెలుగు కుమారి, చాపల చిన్నరాజు, బంగారు నాగేశ్వరరావు, కందికొండ అనంత్, మండల రవి, మండల నాయుడు, మదినా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన శెట్టిబలిజ విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు

ఈ నెల 12న మంత్రుల సమక్షంలో

రూ 13 లక్షలు పంపిణీకి ఏర్పాట్లు

-ఎమ్మెల్యే ఆదిరెడ్డి అధ్యక్షతన సభ

-సీఎస్ఆర్ నిధులు ఇచ్చిన మంత్రి వాసంశెట్టి సుభాష్ కు ,

స్పూర్తినిచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్,నారా లోకేష్ కు కృతజ్ఞతలు

-ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతం పెంపులక్ష్యం

-రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు వెల్లడి



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన శెట్టి బలిజ సంఘీయ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వనున్నట్లు రాష్ట్ర శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక వెంకటేశ్వర నగర్ లో ఏపీ శెట్టి బలిజ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు స్థానిక గోదావరి గట్టున కరెంట్ ఆఫీస్ ఎదురుగా శ్రీ త్యాగరాజ నారాయణ దాస కల్యాణ మండపంలో మంది విద్యార్థులకు రూ 13 లక్షలు ఉపకార వేతనాలు అందించనున్నట్లు చెప్పారు. ఇందులో రూ 10 లక్షలు మంత్రి వాసంశెట్టి సుభాష్కృషి తో సీఎస్సార్ కింద గోద్రెజ్ సంస్థ మంజూరు చేయగా మిగిలిన రూ 3 లక్షలు తన వ్యక్తిగత కార్యక్రమం కింద వెచ్చించినట్లు తెలిపారు. పదో తరగతిలో 500 నుండి 549మార్కులు వచ్చిన వారికి రూ 3500/, 550 నుంచి 574 మార్కులకు రూ 5000, 574నుంచి 600 మార్కులకు రూ 10000 ఉపకార వేతనాలు అందజేస్తామని చెప్పారు. రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చరిత్ర లో ఇది వరకు ఎన్నడూ లేదని, తొలిసారిగా ఇక్కడ జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు స్పూర్తిని ఇచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేశ్, వాసం శెట్టి సుభాష్ లకు సత్తిబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సభకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షత వహిస్తారు.శాసన మండలి మాజీ డెప్యూటీ చైర్మన్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఒడ్డి సుబ్రహ్మణ్యం, ఏపీ బీసీ కో.ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ రెడ్డి అనంత కుమారి లు సభా నిర్వాహక అధ్యక్షులుగా వ్యవహరిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా ఇటీవల స్కోచ్ గోల్డ్ అవార్డు పొందిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితకు అభినందన సత్కారం నిర్వహిస్తామని తెలిపారు. ఇదే సందర్భంలో ఉభయ గోదావరి జిల్లాలలో శెట్టి బలిజ రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ డైరెక్టర్లకు, మార్కెట్ కమిటీ చైర్మన్లకు చిరు సత్కారం నిర్వహించనున్నామన్నారు. మంత్రులు నిమ్మల రామా నాయుడు, కందుల దుర్గేష్,ఎమ్మెల్సీ సోము వీర్రాజు,ఎమ్మెల్యే లు పితాని సత్యనారాయణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకట రాజు, బత్తుల బలరామకృష్ణ, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, రుడా చైర్మన్ బి.వి.రమణచౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో శ్యామలాంబ దేవస్థానం చైర్మన్ కడియాల వీరభద్రరావు, టీడీపీ నగర కార్యదర్శి బుడ్డిగ రాధ, మాజీ కార్పొరేటర్ కడలి రామ కృష్ణ, శీలం గోవింద్, ముసిని బాబూరావు , చింతపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు





**మార్కాపురం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** .ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదు యూనివర్సిటీలకు నూతన వైస్ చాన్సలర్స్ లను ప్రభుత్వం నియమించడం జరిగింది..అందులో రజక కమ్యూనిటీ సంబంధించిన విజయనగరం జేఎన్టీయూ గురజాడ యూనివర్సిటీ కి వెంకట సుబ్బారావు ని నియమించడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి రజకుల పట్ల వారికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %ఉ% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ హర్షం వ్యక్తం చేశారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పీవీన్ మాధవ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %ఉ% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ ఒక ప్రకటన ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రభుత్వ నియామకాలలో రజకులకు సముచిత స్థానం కల్పిస్తారని ఆకాంక్షిస్తున్నట్టు ఆయన తెలిపారు.

## సీజేఐపై చెప్పులు విసరడం హేయమైన చర్య

టిడిపి సీనియర్ నేత చేదురి ప్రభాకర్ రావు



**యర్రగొండపాలెం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పై సనాతన ధర్మాన్ని తలకెక్కించుకున్న న్యాయవాది బూటు విసిరి దాడికి యత్నించడం హేయమైన చర్య అని, దీనిని ప్రజాస్వామ్యంపై దాడిగా పరిగణిస్తున్నామని యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చేదురి ప్రభాకర్ రావు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఇది వ్యక్తిపై దాడి కాదని, భారత రాజ్యాంగంపై జరిగిన దాడి అని పేర్కొన్నారు. సీజేఐ గవాయ్ అతనిని క్షమించినా, సదరు అధికారులు సుమోటోగా కేసు నమోదు చేయాలన్నారు. వెంటనే లాయర్ను శిక్షించాలని డిమాండ్ చేశారు.

## కుంబుర్తిలోలో 8 వ పోషణ మాసం మహా వారోత్సవాలు



**అనంతగిరి అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** మండలంలో లంగు పార్తి పంచాయతీ కుంబుర్తి గ్రామంలో 8వ పోషణ మహా వారోత్సవాలలో భాగంగా అనంతగిరి మండలం లోని లుంగపర్తి సెక్టర్ కుంబర్తి , అంగన్వాడీ కేంద్రం లో అంగన్వాడీ సూపరవైజర్ విమలకుమారి, ఆదేశాల మేరకు అంగన్వాడీ కార్యకర్త.దాలమ్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అనగన్వాడీ కార్యకర్త బుర్జ దాలమ్మా. మాట్లాడుతూ పోషణ మహా వారోత్సవాలు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. తల్లులు,పిల్లలు పౌష్టికాహర అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తూ పోషకాలగురించి వివరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ ఆయలు డి గ్రామస్థులు శివేరి సింహాద్రి, శివేరి దేముడు, ఆశవర్కర్లు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సుండిపెంటలో జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన

## శ్రీశైల మండల టిడిపి సమన్వయకర్త వై. యుగంధర్ రెడ్డి



**శ్రీశైలం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు శ్రీశైల టిడిపి మండల సమన్వయకర్త వై.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో 23వ బూత్ వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ గురించి వివరిస్తూ డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కృషితో నరేంద్ర మోడీ సహకారంతో జిఎస్టి తగ్గింపు వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ప్రభుత్వం జీఎస్టీతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగళ్ల సురేష్,క్లస్టర్ ఉమామహేశ్వరరావు,గ్రామ కమిటీ అధ్యక్షుడు సుభాన్ జావిద్, ఖాదర్ వలీ,నజీర్, మల్లేష్,ప్రవీణ్ తేజ,అబ్బిరెడ్డి, కన్నయ్య,జడ్డ రవి,రాజు, దేవరాజు,టైలర్ చిన్నబాబు, బూత్ కన్వీనర్ కృష్ణయ్య, సాయి,మహిళా కార్యకర్తలు ముంతాజ్ బేగం మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠం శెట్టి వెంకటలక్ష్మి నాగేశ్వరరావును పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా కిర్లంపూడి అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన కిర్లంపూడి సొసైటీ త్రీ మాన్ కమిటీ సభ్యురాలు, జగ్గంపేట నియోజకవర్గం మహిళా శక్తి కమిటి సభ్యురాలు, పాఠం శెట్టి వెంకటలక్ష్మి 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగ్గంపేట ఎమ్మెల్యేగా జ్యోతుల నెహ్రూ అఖండ మెజార్టీతో విజయం సాధిస్తే భవాని మాలధారణ చేసి విజయవాడ కాలినడకన దుర్గ అమ్మవారిని దర్శించుకుంటానని మొక్కుకొని విజయవాడ పాదయాత్ర చేసుకుంటూ వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఎండకు కాళ్లు బబ్బులు కట్టి అస్వస్థకు గురి అవ్వడంతో శుక్రవారం జగ్గంపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ పాఠంశెట్టి నాగేశ్వరరావు (మీసాల) నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి వారి భార్య వెంకటలక్ష్మి ని పలకరించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుంచే తాతాజీ, పాఠం శెట్టి కొండ రాజులు, ఫిషర్ మాన్ సొసైటీ చైర్మన్ ముర సత్తిబాబు, పాఠంశెట్టి విశ్వనాథం, రామిశెట్టి రాజు, బాలిన వెంకటేశ్వరరావు, పాఠంశెట్టి తమ్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## నలంద హైస్కూల్లో ప్రతిభా పాటవ పోటీలు చిత్రలేఖనం పోటీలు



**యర్రగొండపాలెం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని నలంద హైస్కూల్ నందు శుక్రవారం రోజు ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలలో భాగంగా ఈనాడు యాజమాన్యం వారు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ప్రథమ బహుమతి ఏ.అఖిల (తొమ్మిదవ తరగతి), ద్వితీయ బహుమతి బి.తేజస్విని బాయి (ఏడవ తరగతి) తృతీయ బహుమతి ఎన్.జగన్ మోహన్ రెడ్డి(తొమ్మిదవ తరగతి) లు సాధించారు వారికి పాఠశాల డైరెక్టర్ మేకల రామకృష్ణ రెడ్డి గారు, కరస్పాండెంట్ పద్మజ ఓబులరెడ్డి గారు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పెమ్మ సాయి చంద్రహాస రెడ్డి, ఈనాడు సభ్యులు ప్రకాష్,పెద్దబాబు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మేకల రామకృష్ణ రెడ్డి గారు, కరస్పాండెంట్ పద్మజ ఓబులరెడ్డి గారు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పెమ్మ సాయి చంద్రహాస రెడ్డి, ఈనాడు సభ్యులు విలేఖరు ప్రకాష్ , పెద్దబాబు గారు, ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ ,కృష్ణ నాయక్ ,అమీర్ భాషా,జితేంద్రనాద్,శ్రీరాములు,ఆంజనేయులు,నాగరాజునాయక్,దేవిడ్, ,ఆవులయ్య, రామిరెడ్డి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కళాశాలను సందర్శించిన విద్యాశాఖ డైరెక్టర్





**శ్రీశైలం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంటస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విద్య శాఖ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా సందర్శించారు. ఆయనతోపాటు నంద్యాల జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ శ్రీశైలం తహసిల్దార్ శ్రీనివాసులు కళాశాలకు వచ్చారు. కళాశాల డైరెక్టర్ కళాశాల సందర్శనలో భాగంగా అధ్యాపకులతోనూ విద్యార్థినీ విద్యార్థులతోనూ వివిధ సమస్యల పైన చర్చించారు. కళాశాల మౌలిక వలసతులను గురించి చర్చించి కళాశాల అభివృద్ధికి తన వంతుగా ప్రయత్నిస్తానని అదేవిధంగా జిల్లాస్థాయిలో చేయగలిగినటువంటివి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని ఆయనతెలియజేశారు. కళాశాల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం పద్మ అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి పివిఎన్ మాధవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎనుముల నాగేశ్వరరావు



**యర్రగొండపాలెం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం రోజు విజయవాడలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు పివిఎన్ మాధవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ విషయాలను చర్చించి అనంతరం ఆయనను శాలవుల తో సత్కరించిన ఎర్రగొండపాలెం బిజెపి ఇన్చార్జి ఎనుముల నాగేశ్వరరావు కొండ్రు పిచ్చయ్య జిల్లా ఉపాధ్యక్షులు బిజెపి ఎర్రగొండపాలెం మండల అధ్యక్షులు మాదాల సూర్యనారాయణ చౌదరి సీనియర్ నాయకులు దొంత బాధయ్య గౌడ్ దోర్నాల మండల మాజీ అధ్యక్షులు గండి వీరారెడ్డి కలవడం జరిగింది . జరిగిన భారత్ మాతాకీ జై మాదాల సూర్యనారాయణ ఎర్రగొండపాలెం మండల బిజెపి అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వైద్య సేవలపై ప్రభుత్వం స్పందించాలి



**క్రిష్ణగిరి అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నిరుపేదల వైద్యం కోసం రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ వైద్య సేవల సమస్యపై కూటమి ప్రభుత్వం స్పందించాలని సిపిఐ మండల కార్యదర్శి జె. రవిమోహన్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రులకు కూటమి ప్రభుత్వం తక్షణమే 2700 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు నిలిపివేయడం వల్ల పేద ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని, దీనివల్ల సకాలంలో అత్యవసర సేవలు అందక ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ సమస్యపై అటు రాష్ట్ర ప్రభుత్వం ఇటు నెట్ వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు మొండి వైఖరి వీడి ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు యధావిధిగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు.

## భ్రమరాంబ గెస్టహౌస్‌ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్





**నంద్యాల, శ్రీశైలం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంభారత ప్రధానమంత్రి ఈనెల 16న శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పర్యటనకు రానున్న నేపథ్యంలో, జాయింట్ కలెక్టర్ శ్రీ సి. విష్ణు చరణ్ ఆదివారం భ్రమరాంభ గెస్ట్ హౌస్‌ను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, వసతులను సమీక్షించారు. పర్యటన సందర్భంగా ఆయన గెస్ట్ హౌస్‌లో ఉన్న వసతి సదుపాయాలు, గదుల శుభ్రత, ఆహార వసతులు, మరియు నిర్వాహణ విధానాలను పరిశీలించి సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. గెస్ట్ హౌస్ ప్రాంగణంలోని పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది డ్యూటీలు వంటి అంశాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మాట్లాడుతూ,ప్రధానమంత్రి శ్రీశైలం పర్యటన సందర్భంగా గెస్ట్ హౌస్‌లో వసతులను మెరుగుపరచడం అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తున్నామన్నారు. సౌకర్యవంతమైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం, మరియు సమర్థవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గెస్ట్ హౌస్‌లో ఉన్న సదుపాయాలను ఆధునికంగా తీర్చిదిద్దే దిశగా మరమ్మతులు, అభివృద్ధి పనులు వెంటనే పూర్తిచేయాలని సూచించారు. విశిష్ట అతిథులకు సౌకర్యవంతంగా ఉండేలా విద్యుత్, నీటి సరఫరా, భద్రతా పర్యవేక్షణ వ్యవస్థలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి, శ్రీశైల దేవస్థానంఅధికారులు జేసీ వెంట ఉన్నారు.

# జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు






**పిట్టలవాని పాలెం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** పిట్టల వాని పాలెం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జాతీయ బాలికా దినోత్సవం బాలికల హక్కుల గురించి అవగాహనా సదస్సు నిర్వహించారు సిడిపిఓ లక్ష్మీ పార్వతి మాట్లాడుతూ భారతీయ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించడానికి అలాగే బాలికల హక్కుల గురించి మరియు స్త్రీ విద్య, ఆరోగ్యం మరియు పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహనను ప్రోత్సహించడానికి జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధా సూపర్వైజర్ జ్యోతి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దినోత్సవం భారత ప్రభుత్వం యొక్క బేటీ బచావో బేటీ పఢావో మరియు సేవ్ ది గర్ల్ చైల్డ్ వంటి వివిధ ప్రచారాలు మరియు కార్యక్రమాలకు అనుగుణంగా ఉంటుంది అని తెలిపారు భారతదేశంలోని బాలికలకు మద్దతు అవకాశాలను అందించడం జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ఉన్న లక్ష్యం. భారతదేశంలో మనకు తెలిసినట్లుగా, లింగ అసమానత అనేది దృష్టి పెట్టవలసిన ప్రధాన సమస్యలలో ఒకటి మరియు ఇది చట్టపరమైన హక్కులు, విద్య, వైద్య సంరక్షణ, వివాహం మొదలైన అనేక రంగాలలో ఉంది. తెలియజేశారుజి ఎస్సేరైటింగ్ ,గేమ్స్ లో ప్రతిభావంతులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీ పార్వతి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ శేఖర్ సూపర్వైజర్ లు రాధ,జ్యోతిలక్ష్మి మహిళా పోలీసులు లీలావతి,దివ్య,ప్రేమలత ,అంగన్వాడిటీచర్స్, కిశోరీ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ పర్యటన విజయవంతం చేయండి.



**శంఖవరం అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ కాకినాడ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కుమ్మరి శాలివాన సంఘం అధ్యక్షుడు పసలపూడి ప్రసాద్ రావు కోరారు.శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేషన్ చైర్మన్ హెూదాలో ఈశ్వర్ తొలిసారిగా ఈనెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జిల్లాలోని పర్యటించనున్నారని చెప్పారు.11వ తేదీ కాకినాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు ఈశ్వర్ చేరుకుంటారని అనంతరం ఆయనకు సంగీయులు ఘన స్వాగతం పలికి చిరు సత్కారం నిర్వహించిన అనంతరం జగ్గంపేట,పెద్దాపురం నియోజకవర్గం లలో పర్యటిస్తారనితెలిపారు. 12వ తేదీన కాకినాడ రూరల్, కాకినాడ టౌన్ లో పర్యటన అనంతరం పెనుమర్తి లోకార్పొరేషన్ డైరెక్టర్ బీమా బత్తుల సత్యనారాయణ అభినందన సభ అనంతరం కాకినాడ జగన్నాధపురం కమ్యూనిటీ హాల్లోఆత్మీయ సమావేశంలో ఈశ్వర్ పాల్గొంటారని తెలిపారు.13వ తేదీన పిఠాపురం, ప్రత్తిపాడు నియోజవర్గంలు,14వ తేదీన తుని నియోజవర్గంలోనూ ఆయన పర్యటించి కుమ్మరి వృత్తిదారుల సమస్యలు తెలుసుకోవడంతోపాటు, ఆత్మీయ సమావేశాలలో పాల్గొంటారని తెలిపారు.ఈ పర్యటనల ను కుమ్మరి శాలివాహన సంఘ సభ్యులు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు పసలపూడి ప్రసాదరావు కోరారు.

# పారిశుధ్య కార్మికులే నిజమైన ప్రజారోగ్య పరిరక్షకులు



కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి

జనసేన పార్టీ మండల అధ్యక్షులు

చిట్టం మురళి డిమాండ్

**అల్లూరి జిల్లా అనంతగిరి అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి ఎగువ శోభ పంచాయతీ లో ఎప్పటికప్పుడు చెత్త నిర్వహణకు రేయిపగ ళ్ళు కష్టపడుతూ నిరంతరం సేవలందించే పారిశుధ్య కార్మికులు నిజంగానే ప్రజారోగ్య వ్యవస్థను తమ శ్రమ తత్వంతో పరిరక్షిస్తున్నారు.పంచాయితీ స్థాయి నుంచి మున్సిపల్ స్థాయి వరకు పారిశుధ్య వ్యవస్థ నిర్వహణకు అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలు చేస్తున్నప్పటికీ అధి క్షేత్రస్థాయి వరకు అమలు చేస్తే పారిశుధ్య పనుల్లో గ్రామీణ పారిశుధ్య వీధుల్లో వేగం పుంజుకుంటుంది.చెత్త నిర్వహణ మా దృష్టిలో అణుబాంబు వంటిది ఒక్కరోజు ఈ నిర్వహణ నిర్లక్ష్యం చేస్తే రోగాలు విపరీతంగా ప్రబలే అవకాశం ఉన్నది.గిరిజన ప్రాంతంలో పర్యాటకరంగం వేగం పుంజుకుంటుంది దాంతోపాటుగానే చెత్త కూడా ఎక్కువగా అవుతోంది.ఇటువంటి చెత్త నిర్వహణకు కష్టపడే శ్రామికులకు సామాజిక సేవ కార్మికులుగా గుర్తించి వారికి కనీసవేతనం అమలు చేసి వారికి తగిన ప్రోత్సాహకాలు అందిస్తే మంచిద ని జనసేన మండల అధ్యక్షులు మురళి అభిప్రాయపడ్డారు.అలాగే ప్రజలు కూడా వ్యక్తి కంటే వ్యక్తి చేస్తున్నా పని యొక్క గొప్పతనాన్ని గుర్తించి వారు చేసే పనుల్లో సులభతరం కోసం నిర్దేశించిన ప్రకారం చెత్తను పోగు చేయాలని ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా ప్రతి ఒక్కరూ సామాజిక ప్రజారోగ్య బాధ్యత గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని జనసేన మండల అధ్యక్షులు చిట్టం మురళీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎగువ శోభ పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామ సభ ద్వారానే అభివృద్ధి లక్ష్యం

టోకూరు సిపిఎం పార్టీ సర్పంచ్ కిల్లో మోస్య..



**అల్లూరి జిల్లా అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** మండలంలో టోకూరు పంచాయతి శుక్రవారం ఆదికర్మయోగి అభియాన్ గ్రామ సభలు టోకూరు పంచాయతీ జాకరవలస దిగువ కంబవలస గ్రామాల్లో నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదికర్మయోగి అభియాన్ లో టోకూరు పంచాయతీ పరిధిలోని బొరిబొరివలస, కొత్తవలస, జాకరవలస, దిగువ కంబవలస, గ్రామాలు ఎంపిక చెయడం జరిగిందని గ్రామ సభల ద్వారా సమస్యలు గుర్తించడం జరుగుతోందని తెలిపారు, ఈకార్యక్రమంలో వెలుగు ఏపీఎం పంచాయితీ కార్యదర్శి ప్రషన సైలజ మాజీ సర్పంచ్ లు సారా దొన్ను సారా సోము సీపీఎం నాయకులు గెమ్మెల దేవన్న గిరిచైత్య సంస్థ కె చంద్రావు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రదీప్ పెషా ఉపాధ్యక్షులు పాంగి గోపన్న పాంగి మద్దు పెషా కార్యదర్శి శిరగం అప్పలస్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ ఫ్యాషన్స్ ఎలక్ట్రానిక్ లక్కీ స్కూటీ

-లక్కీ డ్రా విజేత మహేష్ కు ఎలక్ట్రానిక్ స్కూటీని అందజేసిన వినయ్ రెడ్డి..

-ఆర్మూర్ డివిజన్లోని యువత ఫ్రెండ్స్ ఫ్యాషన్ లోనే షాపింగ్ చేయండి, స్కూటీలను గెలుచుకోండి..

-యువతకు సందేశమిచ్చిన వినయ్ రెడ్డి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని విజయ పబ్లిక్ స్కూల్ ప్రక్కన ఉన్న యువతకు క్రేజీ ఫ్రెండ్స్ ఫ్యాషన్ 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దసరా, దీపావళి, క్రిస్మస్ పండుగలకు 1999 రూపాయలతో షాపింగ్ చేసినవారికి మూడు ఎలక్ట్రిక్ స్కూటీలను బహుమతులుగా పెట్టి కూపన్లను ఇచ్చారు. శుక్రవారం ఉదయం మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ షాపింగ్ చేసిన వారి కూపన్లలో ఒక దానిని లక్కీ డ్రా రూపంలో తీసి జక్రాన్ పల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మహేష్ ఎలక్ట్రానిక్ స్కూటీ విజేతగా ప్రకటించగా సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి విజేత మహేష్ కు సన్మానించి లక్కీ డ్రా లో గెలుపొందిన ఎలక్ట్రానిక్ స్కూటీని ఆయన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వినయ్ రెడ్డి మాట్లాడుతూ ఇద్దరు నాగేందర్, నగేష్ ఇద్దరు అన్నదమ్ముల సమన్వయంతో ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ ఫ్యాషన్ లోనే ఆర్మూర్ డివిజన్లోని యువత 1999 రూపాయలతో షాపింగ్ చేసి లక్కీ డ్రా లో స్కూటీలను గెలుచుకోవాలని యువత కు సందేశం ఇచ్చారు. మహేష్ దసరా కానుకగా స్కూటీని గెలుపొందగా, దీపావళి, క్రిస్మస్ పండుగలకు ఫ్రెండ్స్ ఫ్యాషన్ లో 1999 తో షాపింగ్ చేసి లక్కీ స్కూటీ లను గెలుచుకోవాలని వినయ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ సర్పంచ్ మారుతి రెడ్డి. మాజీ కౌన్సిలర్లు గంగా మోహన్ చక్రు, బండారి ప్రసాద్. బదాం రాజ్ కుమార్. మహమూద్ అలీ, లయన్ నివేదన్. పండిత్ ప్రేమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పండిత్ పవన్, చిట్టి రెడ్డి, భూపేందర్, నటరాజ్, జీవి అరవింద, రెడ్డి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# వాలసి పంచాయతీలో కోటి సంతకాల ఆవిష్కరణ



**అనంతగిరి, అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటికరణను వ్యతిరేకిస్తూ తలపెట్టిన వైఎస్ఆర్సిపి నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్ను శుక్రవారం వాలసి పంచాయతీ కేంద్రంలో రచ్చబండ కార్యక్రమం లో భాగంగా అనంతగిరి వైసీపీ మండల అధ్యక్షుడు కొర్రా సూర్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కోటి సంతకాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు 45 రోజులపాటు సంతకాల సేకరణ చేస్తామన్నారు. నవంబర్ 25న మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో గవర్నర్కు అందజేస్తామన్నారు. మెడికల కాలేజీల పై కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుట్రలకు అడ్డుకట్ట వేసే బాధ్యతను వైయస్ఆర్ సీపీ తీసుకుందని ఇందులో భాగంగానే జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రమంతా సూపర్ స్పెషాలిటీ వైద్యుల కొరత ఉండటంతో గత ఐదేళ్లలో సూపర్ స్పెషాలిటీ వైద్యుల కొరతను తీర్చే ప్రయత్నం చేశారన్నారు. పేదల కల నిజమవుతున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కసారిగా మళ్లీ వెనక్కి తీసుకుపోయారన్నారు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని కుట్ర పన్నారు, ఆ కుట్రను అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అడుగులు ముందుకు వేశారు..ఈ కుట్రను కచ్చితంగా తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పులిపినిచ్చారు.పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి జై జగన్, జై మచ్చులింగం నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో. మాజీ జెడ్పిటిసి దూరు గంగన్న దొర, ప్రధాన కార్యదర్శి గుజ్జెల మధుసూదన్, వలసి సర్పంచ్ సెంబి సన్యాసిరావు, మాజీ సర్పంచ్ ధర్మనాయుడు, గురుమూర్తి, సుందర్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవి, మండల కార్యవర్గ సభ్యుడు కుర్రా లక్ష్మణరావు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మృత్యువుతో పోరాటం చేస్తున్న రాథోడ్ మౌనిక

-పోలీసులు ఫిర్యాదు తీసుకొని విచారిస్తే ఇలా జరిగేది కాదు..?

-ఆరోపించిన మౌనిక భర్త రాథోడ్ గణేష్..?

-జక్రాన్ పల్లి మండలం సికింద్రాబాద్ తండాలో ఘటన..

-ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి సొంత మామయ్యలే అడ్డుపడడంతో..

-క్రిమి సంహారక మందు తాగిన మౌనిక..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం సికింద్రాబాద్ తండాలో రాథోడ్ గణేష్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో పాత ఇల్లు కూల్ చేసి ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి సిద్ధమైతే సొంత తండ్రి కిషన్, బాబాయిలు హరి, రాము అడ్డుపడి బెదిరింపులకు పాల్పడడంతో గణేష్ భార్య మౌనిక క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించిన ఘటన కలకలం రేపింది. మౌనిక భర్త గణేష్ చెప్పిన వివరాల ప్రకారం బాబాయిలు ముగ్గురు తన తాతయ్య సంబంధించిన వ్యవసాయ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడమే కాకుండా తన తండ్రిని తననుండి దూరం చేశారని ఆరోపించాడు. తనకు ఇల్లు లేనందున ఇందిరమ్మ ఇల్లుకు దరఖాస్తు చేసుకుంటే మంజూర అయిందని, తనకున్న పాత ఇంటిని తీసివేసి ఇందిరమ్మ ఇల్లును కట్టుకుంటామంటే తండ్రి కిషన్, బాబాయిలు హరి, రాము అడ్డుపడుతూ బెదిరింపులకు పాల్పడడంతో తన భార్య మౌనిక క్రిమిసంహారక మందు తాగిందని ఆరోపించాడు. బెదిరింపులకు పాల్పడుతున్న విషయాన్ని జక్రాన్ పల్లి ఎస్ఐకి ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు తీసుకోలేదని, ఫిర్యాదు తీసుకొని విచారించి ఉంటే ఇలా జరిగేది కాదని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు మూడు సంవత్సరాల ఇద్దరు కవల పిల్లలు ఉన్నారని, తన భార్యకు ఏదైనా జరిగితే పిల్లల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించాడు, బాబాయిలతో తనకు, తన భార్యకు ప్రాణహాని ఉందని, భార్య క్రిమిసంహారకమందు తాగడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు. మౌనిక తల్లి కిషన్,రాము, హరి ల కారణంగా మందు తాగిందని ఆమె కన్నీరు మున్నీరయింది.

### సూసైడ్ నోట్ రాసి భర్తకు పంపించిన మౌనిక

మామయ్యలు కిషన్, రాము, హరి, బెదిరింపులకు పాల్పడుతూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారి బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు గల్ఫ్ లో ఉండే భర్త గణేష్ కు సూసైడ్ నోటును రాసి వాట్సాప్ కు పంపించింది, గల్ఫ్ లో ఉన్న గణేష్ హుటాహుటిన స్వదేశానికి తిరిగి వచ్చాడు. శుక్రవారం రోజు ఉదయం బాబాయిలతో గొడవ జరగడంతో విసిగిపోయిన మౌనిక క్రిమిసంహారక ముందు తాగేసింది. హుటాహుటిన ఆర్మూర్ లోని




ఎం జె ఆసుపత్రికి తీసుకువచ్చారు.

### రాథోడ్ మౌనిక పరిస్థితి విషమం

కుటుంబ కలహాల కారణంగా మౌనిక 200 ఎం ఎల్ క్రిమిసంహారక మందు తాగి అపస్మారక స్థితిలో ఆసుపత్రికి వచ్చిందని 48 గంటలు గడిస్తే కానీ ఏమి చెప్పలేమని, విరుగుడు మందులను ఇచ్చి మౌనికను శాయశక్తుల కాపాడే ప్రయత్నం చేస్తున్నామని ఎంజే ఆసుపత్రి చైర్మన్, స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకుడు, డాక్టర్ మధుశేఖర్ వివరణ ఇచ్చారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి అనాగరిక చర్య....





దాడిపై ప్రధానమంత్రి తీరును స్వాగతిస్తున్నాం....

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ....

**హైదరాబాద్ అక్టోబర్ 10. (అఖండభూమి న్యూస్):** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై మతోన్మాది, మనువాద న్యాయవాది దాడి చేయడం అనాగరికమైన చర్యగా భావిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం నాడు హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ దాడిని ఖండిస్తూ దేశ ప్రధాని స్పందించిన తీరును స్వాగతిస్తున్నామని చెప్పారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవిస్తున్నామని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్పందననే దేశ ప్రజల స్పందనగా భావిస్తున్నామని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని స్పష్టం చేశారు. ఈ దాడి చేసిన వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జరిగిన దాడి మీద బిఆర్ గవాయ్ స్పందన అత్యంత ఉందా తనంతో ఉందని గుర్తు చేశారు. దళితులు ఉన్నత స్థానాల్లో కూర్చోవడం కొంతమందికి గిట్టడం లేదని అన్నారు. అందుకే ఈ దాడికి తెగబడుతున్నారని ఆరోపించారు. దాడి కేవలం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి మాత్రమే కాదని, దేశ న్యాయ వ్యవస్థ మీద, ప్రజాస్వామిక స్ఫూర్తి మీద, అన్నింటికంటే ప్రధానమైన రాజ్యాంగ మీద ఈ దాడి జరిగిందని అన్నారు. రాజ్యాంగం వలనే ఈ దేశంలోని దళిత వర్గాలు స్వేచ్ఛ, స్వాతంత్రం, గౌరవం, గుర్తింపును సంపాదించుకున్నారని వివరించారు. అందువల్లనే భగవద్గీత, బైబిల్, ఖురాన్ కంటే రాజ్యాంగమే మాకు ముఖ్యం అని స్పష్టం చేశారు. రాజ్యాంగం కంటే ముందు దళితులు పశువుల కన్నా హీనంగా చూడబడ్డారని గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే దళితులు మనుషులుగా గుర్తించబడ్డారని చెప్పారు. ఆ రాజ్యాంగం వల్లనే గవాయ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కాబడ్డారని, కొంతమంది అది జీర్ణించుకోలేక ఈ దాడి చేశారని ఆరోపించారు. ఈ దాడిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఢిల్లీ పోలీసులు స్పందించి, పెంతితులపై చట్టపరంగా కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని కోరారు. నిందితుడు బూటు విసిరి వేయడాన్ని తేలికగా తీసుకోవద్దని అన్నారు. బూటు కాకుండా అతని చేతిలో మరేదైనా మరణ ఆయుధం ఉంటే, ఈ దాడి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉండేదో అర్థం చేసుకోవాలని చెప్పారు. పత్రికల్లో వచ్చిన వార్తలను, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమైన కథనాలను చూసి పోలీసులు, న్యాయస్థానాలు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలందరూ ఖండిస్తున్న చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనలో కేసులు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం చేయొద్దని కోరారు. గవాయ్ ఖర్జూరహెూ విష్ణుమూర్తి విగ్రహ విషయంలో చేసిన వ్యాఖ్యల మీద వివరణ ఇచ్చినప్పటికీ కావాలనే ఆయనపై దాడి చేశారని ఆరోపించారు. ఇవే వ్యాఖ్యలు ఏ ఉన్నత వర్గాల చెందిన వ్యక్తి చేసిన ఈ దాడి జరిగి ఉండేది కాదని స్పష్టం చేశారు. బిఆర్ గవాయ్ దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం వల్లే ఈ దాడి జరిగిందనేది ముమ్మాటికి వాస్తవం అని అన్నారు. గతంలోనూ బాబ్రీ మసీద్ కేసులోనూ రాముడు జన్మస్థలం మీద ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తులు తీవ్ర వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. అయినప్పటికీ వారి విషయంలో ఎవరు కనీసం విమర్శ కూడా చేయలేదని తెలిపారు. శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళలకు ప్రవేశం కల్పిస్తూ, తీర్పు వచ్చిందని, ఆ తీర్పును మతవిశ్వాసాల ఆధారంగా చూసుకుంటే విరుద్ధమైనప్పటికీ రాజ్యాంగం ప్రకారం, చట్టపరంగా సరైన తీర్పుగా ఉందని, కానీ ఆ తీర్పు ఇచ్చింది కూడా ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తులు కనుక ఎవరు విమర్శలు చేయలేదని ఆరోపించారు. బిఆర్ గవాయ్ దళితుడు కావడం వల్ల, దళితులు నోరు విప్పే స్వేచ్ఛ కూడా లేదనే వైఖరితో అహంపూరిత దాడి జరిగిందని అన్నారు. ఈ దాడిని దేశం మొత్తం ఖండిస్తుంది కాబట్టి, కఠినమైన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కోరారు. గవాయ్ పై దాడిని నిరసిస్తూ, నిందితులను కఠినంగా శిక్షించాలని, సమగ్రమైన విచారణ జరిపించాలని, ఇలాంటి ఘటన పునరుగా కాకుండా చూడాలని డిమాండ్ చేస్తూ జాతీయస్థాయిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతున్నామని అన్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 13న కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు. అక్టోబర్ 17న అన్ని మండల కేంద్రాలలో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని చెప్పారు. అక్టోబర్ 22న చలో హైదరాబాద్ పేరుతో తెలంగాణ రాష్ట్రంలో భారీ నిరసన చేపడుతామని వివరించారు. 23న చలో అమరావతి పేరుతో ఆంధ్రప్రదేశ్ లో భారీ నిరసన చేపడుతామని అన్నారు. అక్టోబర్ 25న చలో బెంగుళూరు పేరుతో కర్ణాటకలో భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామిక స్ఫూర్తి కలిగిన, రాజ్యాంగాన్ని గౌరవించేవారు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం ప్రధాన చర్చల్లోకి రావడానికి రేవంత్ రెడ్డి చేసిన కృషి ప్రధాన కారణం అని కొనియాడారు. రేవంత్ రెడ్డి మరింత చొరవ తీసుకొని, రాజకీయ పార్టీల అభిప్రాయం తీసుకొని, న్యాయపరమైన చిక్కులు రాకుండా, చట్టపరమైన అవరోధాలు జరగకుండా,బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించడానికి అఖిలపక్షం ఏర్పాటు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని రాజకీయ వైద్యంతో, ఓటు బ్యాంకు రాజకీయంగా చూడకుండా, బీసీలకు న్యాయం జరిగే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే శాసనసభలో, శాసనమండలిలో ఏకగ్రీవంగా తీర్మానం పొందిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్ని రాజకీయ పార్టీలు 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు సాధించి పెట్టడానికి సహకరించాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం పట్ల కొన్ని రాజకీయ పార్టీలు సంబరాలు చేసుకోవడం దురదృష్టకరం, ఈ సాంప్రదాయం మంచిది కాదని అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఎమ్మార్పీఎస్, ఎస్సీ, ఎస్టి సంఘాలను కలుపుకొని బీసీలకు అండగా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ విషయమై దళిత నాయకులు అద్దంకి దయాకర్, గిరిజన నాయకులు బెల్లయ్య నాయక్ తో చర్చించినట్లు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు మద్దతుగా మా పోరాటం భవిష్యత్తులో అత్యంత క్రియాశీలకంగా ఉంటుందని అన్నారు.

# బీసీలకు అన్యాయం జరుగుతుంటే సంబరాలు చేసుకోవడం ఎంతవరకు సమంజసం....

బిఆర్ఎస్ నేతల పేరుపై ప్రభుత్వ విప్ ఆగ్రహం....



**ఆలేరు అక్టోబర్ 10. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంటే జీర్ణించుకోలేని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రభుత్వానికి సహకరించకపోవడం దురదృష్టకరమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు....

# నేడు జిల్లాలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటన





**ఆలేరు అక్టోబర్ 10. (అఖండభూమి న్యూస్):** హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు చెప్పారు. శనివారం నాడు ముందుగా ఆయన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శనం చేసుకుంటారని తెలిపారు. అనంతరం భువనగిరి జిల్లా కేంద్రంలోని న్యాయస్థానంలో శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు...

# నిరుపేద విద్యార్థికి చేయూతనిచ్చిన : ఈఎల్ వీ ఫౌండేషన్ చైర్మన్ ఈఎల్ వీ భాస్కర్ : !!



**మునుగోడు/గట్టుప్పల్ అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన భీమనపల్లి యాదయ్య కుమార్తె భీమనపల్లి కావ్య నీట్ పరీక్షలో 393 వ ర్యాంక్ సాధించినప్పటికీ ఎంబిబీయిస్ చదవటానికి ఆర్థిక పరిస్థితులు అడ్డురావడంతో గ్రామస్థులు, యువకులు ఈఎల్ వీ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఈఎల్ వీ భాస్కర్ గారి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి తమవంతు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ఎంబీబీఎస్ పూర్తి అయ్యేవరకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఈఎల్వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ గారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మరియు యువకులు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**ఆలేరు అక్టోబర్ 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన సామ మనెమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న శారాజీపేట బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం నాడు మనేమ్మ నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మనేమ్మ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# బంగారం రుణాల జోరు..

## ఏడు నెలల్లో 50 శాతం వృద్ధి.. ఇవీ కారణాలు..!



ప్రతి ఒక్కరికీ కుటుంబ అవసరాల రీత్యా అత్యవసర పరిస్థితులు వస్తాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలు గానీ, సొంతిల్లు కొనుక్కోవాలని గానీ, పిల్లల విద్యావసరాలకు సరిపడా డబ్బు అందుబాటులో లేని పరిస్థితి తలెత్తవచ్చు. అటువంటి పరిస్థితుల్లో బంగారంపై రుణాలు గానీ, పర్సనల్ లోన్లు గానీ తీసుకోవాల్సి వస్తుంది. పర్సనల్ లోన్లతో పోలిస్తే బంగారంపై రుణాలు తేలిగ్గా మంజూరు కావడంతోపాటు వడ్డీ రేట్ల భారం ఎక్కువగా ఉంటుంది. బంగారం తాకట్టుపై కేవైసీ పత్రాలు సమర్పిస్తే చాలు.. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు రుణాలిచ్చేస్తాయి.

పోలిస్తే బంగారం తాకట్టు రుణాలు పెరిగిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో బ్యాంకుల్లో బంగారం తాకట్టు రుణాలు 50.4 శాతం వృద్ధి చెందాయి. ఇతర పర్సనల్ లోన్ల సెగ్మెంట్‌లో కేవలం సింగిల్ డిజిట్ వృద్ధిరేటు నమోదు కావడం ఆసక్తి కర పరిణామం. గత మార్చి నెలాఖరు నాటికి గత ఆర్థిక సంవత్సరంలో రూ.1,02,562 కోట్ల బంగారం రుణాలు మంజూరు అయ్యాయి. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 18 నాటికి రూ.1,54,282 కోట్ల విలువైన బంగారం రుణాలను బ్యాంకులు మంజూరు చేశాయి. 2023-24లో ఏప్రిల్- అక్టోబర్ మధ్య బంగారం రుణాలతో పోలిస్తే 13 శాతం, వార్షిక ప్రాతిపదికన 56 శాతం వృద్ధిరేటు నమోదైంది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్బీఎఫ్సీ).. అన్ సెక్యూర్డ్ రుణాల కంటే సెక్యూర్డ్ రుణాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో రుణ గ్రహీతలు బంగారం రుణాల వైపు మొగ్గు చూపారు. ఇదిలా ఉంటే గత ఏడు నెలల్లో ఎన్బీఎఫ్సీలకు బ్యాంకుల రుణాలు 0.7 శాతం తగ్గి రూ.1.5 లక్షల కోట్లకు చేరుకున్నాయి. బంగారం ధర పెరగడంతో ఇతర రుణాల గ్రహీతలు పాత రుణాల చెల్లింపునకు బంగారం తాకట్టు రుణాలు తీసుకుంటున్నారని, సెక్యూర్డ్ రుణాలకు మొగ్గు చూపుతున్నారని బ్యాంకర్లు చెబుతున్నారు. బంగారం రుణాలకు డిమాండ్ పెరగడానికి ఆర్థికంగా దెబ్బ తినడం కూడా కారణం అని కొందరు విశ్లేషకుల అంచనా. బంగారం తాకట్టు రుణాల విధానాలను సమీక్షించుకోవాలని గత నెలలో బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (ఎన్బీఎఫ్సీ)ను ఆర్బీఐ ఆదేశించడం గమనార్హం. ఇక పర్సనల్ లోన్లు 5.6 శాతం పెరిగితే, ఇండ్ల రుణాలు రూ.28.7 లక్షల కోట్లకు దూసుకెళ్లాయి. 2023 అక్టోబర్ నాటితో పోలిస్తే ఇండ్ల రుణాలు 36.6 శాతం, వార్షిక ప్రాతిపదికన 12.1 శాతం వృద్ధి చెందాయి. ఇక క్రెడిట్ కార్డులపై రుణాలు గత ఏడు నెలల్లో 9.2 శాతం పురోగతితో రూ.2.81 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడు నెలల కాలంలో ఆనల్ లైన్ లావాదేవీలు పెరగడంతో క్రెడిట్ కార్డుల రుణాలు కూడా పెరిగాయి. మరోవైపు వ్యక్తిగత రుణాలతోపాటు ఇతర అన్ సెక్యూర్డ్ రుణాలు 3.3 శాతం పతనం అయ్యాయి.

# ఆమ్నెస్టీ స్కీంకు ఈపీఎఫ్ గ్రీన్‌సిగ్నల్.

## క్లెయిం సెటిల్‌మెంట్ తేదీ వరకు వడ్డీ చెల్లింపులు

ఉద్యోగుల భవిష్యనిధి ఫండ్ ఈపీఎఫ్‌వో కీలక నిర్ణయాలు తీసుకున్నది. ఈపీఎఫ్‌వో చందాదారుడికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించడానికి రూపొందించిన ఆమ్నెస్టీ స్కీంకు ఈపీఎఫ్‌వో పచ్చజెండా ఊపింది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నది. ఈపీఎఫ్‌వో సెటిల్‌మెంట్ సమయంలో చేసే వడ్డీ చెల్లింపులను ఇకపై క్లెయిమ్ సెటిల్‌మెంట్ తేది వరకు చెల్లించాలని నిర్ణయించింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం సెటిల్‌మెంట్ సమయంలో ఆ నెల 24వ తేదీ వరకు మాత్రమే వడ్డీ లెక్కించే విధానం ఉండగా.. ఇకపై సెటిల్‌మెంట్ తేదీ వరకు వడ్డీ చెల్లించనున్నారు. దీనివల్ల ఆర్థికంగా చందాదారుడికి ప్రయోజనం కలగడంతోపాటు ఫిర్యాదుల తగ్గుతాయని సీబీడీటీ అభిప్రాయపడింది. దీంతోపాటు ఈ స్కీం ప్రయోజనాలు పొందేందుకు యజమానులు నుంచి ఒక సాధారణ ఆన్‌లైన్ డిక్లరేషన్ సర్టిఫికేట్ తీసుకుంటే సరిపోతున్నదని తెలిపింది. దీంతోపాటు ఆర్థిక భారం నుంచి తప్పించుకోవడానికి ఉద్యోగ భవిష్యనిధి సంస్థతో రిజిస్టర్ కాకపోయిన ఉద్యోగుల నిధులను డిపాజిట్ చేయకుండా ఎగవేతలకు పాల్పడే సంస్థలకు క్షమాభిక్ష ప్రసాదించాలని నిర్ణయించింది. ఆయా సంస్థలు ఎలాంటి పెనాల్టీ ఎదుర్కొకుండా స్వచ్ఛందంగా ముందుకొచ్చి వివరాలు వెల్లడించే అవకాశాన్ని కల్పించింది. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను ప్రవేశపెట్టిన సార్వత్రిక బడ్జెట్‌లో ప్రకటించిన ఎంప్లాయి డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీంనకు ఈ పథకం సహాయపడనున్నది. అలాగే ఎంప్లాయిస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్(ఈడీఎల్ఐ) స్కీంకు బోర్డు ఆమోదం తెలిపింది. ఈ స్కీం కింద చందాదారుడు మరణిస్తే రూ.2.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు బీమా పరిహారం లభించనున్నది.

**మళ్లీ ఈక్విటీలో పెట్టుబడులకు అనుమతి**

మళ్లీ ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టడానికి ఈపీఎప్‌వో బాడీ అనుమతినిచ్చింది. గతంలో ఈక్విటీలో పెట్టుబడులను తిరిగి ఈక్విటీల్లో పెట్టుబడి ప్రతిపాదనలకు బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కనీసంగా ఐదేండ్లపాటు ఈ పెట్టుబడులు అలాగే ఉండాలని, ప్రభుత్వ సెక్యూరిటీలు, సీపీఎస్ఈ, భారత్ 22లో పెట్టనున్నది. ఆటో క్లెయిం సెటిల్‌మెంట్ సదుపాయాన్ని రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు పెంచింది. గృహాలు, వివాహం, విద్యకు సంబంధించి రుణాలు తీసుకునేవారికి ఇది వర్తించనున్నది

# మండల అధ్యక్షుడు ఆత్మహత్య

## నా చావుకు కారణం కాంగ్రెస్ నాయకులే అంటూ సూసైడ్ నోట్





**బెల్లంపల్లి అక్టోబర్ 10(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా వేమనపల్లి బిజెపి మండల అధ్యక్షుడు యేట మధుకర్ (45)నీల్వాయి అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడం తీవ్ర వివాదాస్పదంగా మారింది.కాంగ్రెస్ నేతలు అక్రమ కేసులు బనాయించడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు.అక్రమ కేసులు బనాయించి ఆత్మహత్యకు పురుగొల్పిన భాద్యులపై వెంటనే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.మృతుని జేబులో సూసైడ్ నోట్ లభ్యమవ్వడంతో అందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రబాట్ల సంతోష్,అతని అనుచరులు చేసిన అవమానం తట్టుకోలేక ఆత్మహత్య కు పాల్పడుతునట్లు లేటర్ లో వ్రాసిన మృతుడు మధుకర్..కాంగ్రెస్ నేతలకు సహకరించి అక్రమ కేసులు నమోదు చేసిన ఎస్ఐ ని వెంటనే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు..భాద్యులను అరెస్టు చేసేంతవరకు మృతదేహాన్ని పోలీసులు ముట్టకూడదని వేమనపల్లి,చెన్నూర్ ప్రధాన రహదారిపై మృతుడి కుటుంబసభ్యులు బైఠాయించి ఆందోళన చేపట్టారు..కుటుంబ సభ్యులను ఓదార్చిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ వారి డిమాండ్లకు మద్దతు తెలిపారు.. బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు...

# ఈ సీజన్‌లో రోజూ పరగడుపునే అల్లం, పసుపు నీళ్లను తాగితే.. ఏం జరుగుతుందో తెలుసా..?

చలికాలం ఇంకా ఆరంభంలోనే ఉంది. అయినప్పటికీ చలి తీవ్రత విపరీతంగా ఉంది. అనేక చోట్ల 10 డిగ్రీ సెంటీగ్రేడ్ లేదా అంతకన్నా తక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు తమ శరీరాలను వెచ్చగా ఉంచుకునేందుకు అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. ముఖ్యంగా ఆహారం విషయంలో పలు మార్పులు చేసుకుంటున్నారు. శరీరాన్ని వెచ్చగా ఉంచే ఆహారాలను తీసుకుంటున్నారు. అయితే శరీరాన్ని వెచ్చగా ఉంచే ఆహారాలతోపాటు ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలను కట్టడి చేసేందుకు కూడా పలు ఆహారాలను తీసుకుంటున్నారు. అయితే ఇలాంటి ఆహారాల విషయానికి వస్తే అల్లం, పసుపు ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్యులు అంటున్నారు. ఈ సీజన్‌లో ఉదయాన్నే అల్లం రసంలో కాస్త పసుపు కలిపి తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. లేదా నీటిలో అల్లం వేసి మరిగించి అందులో కాస్త పసుపు కలిపి తాగాలని అంటున్నారు. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని అంటున్నారు.



**సీజనల్ వ్యాధులకు చెక్..**

రోజూ ఉదయం పరగడుపునే నీటిలో అల్లం వేసి మరిగించి అనంతరం అందులో కాస్త పసుపు వేసి కలిపి తాగితే దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. శరీరంలోని కఫం మొత్తం కరిగిపోతుంది. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షణ లభిస్తుంది. ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. చలికాలంలో నరాలు అన్నీ బిగుసుకుపోయి సాధారణంగానే చాలా మందికి కీళ్లు, మోకాళ్ల నొప్పులు వస్తుంటాయి. అయితే దీన్ని నివారించేందుకు గాను అల్లం, పసుపు నీళ్లు ఎంతో దోహదపడతాయి. ఈ నీళ్లను రోజూ పరగడుపునే తాగుతుంటే కీళ్లు, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**చర్మ సంరక్షణ..**

చలికాలంలో అందరి చర్మం పగులుతుంది. దీంతో అంద విహీనంగా చర్మం కనిపిస్తుంది. అయితే ఇందుకు గాను ఖరీదైన క్రీములు, గట్రా రాయాల్సిన పనిలేదు. ఉదయాన్నే పరగడుపునే అల్లం, పసుపు నీళ్లను తాగితే చాలు, చర్మానికి తేమ లభించి మృదువుగా మారుతుంది. చర్మం పగలడం తగ్గుతుంది. అలాగే చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉండే మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి. చర్మం ప్రకాశిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. శరీరంలోని వాపులను తగ్గించడంలోనూ ఈ నీళ్లు ఎంతో ఉపయోగపడతాయి. చలికాలంలో వచ్చే వాపులను తగ్గించుకునేందుకు ఉదయాన్నే అల్లం, పసుపు నీళ్లను తాగాల్సి ఉంటుంది.

**హార్ట్ ఎటాక్ రాకుండా..**

అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. ఫలితంగా క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. పసుపులోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువే. ఇవి క్యాన్సర్ కణాలు పెరగకుండా చూస్తాయి. రోజూ ఉదయం అల్లం, పసుపు నీళ్లను తాగడం వల్ల గుండెకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. శరీరంలో రక్త సరఫరా పెరుగుతుంది. బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఇలా చలికాలంలో అల్లం,పసుపు నీళ్లను తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలి...





ఆశా వర్కర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత తగదు..

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా 4వ మహాసభ శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ మహాసభకు జయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల తీవ్రమైన వివక్షతను ప్రదర్శిస్తుందని విమర్శించారు కరోనాకాలంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడిన ఆశా వర్కర్లను డబ్ల్యూహెచ్ఓ సహా అనేక అంతర్జాతీయ సంస్థలు ఆశా వర్కర్ల సేవలను గుర్తించి గౌరవించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం సరైన గుర్తింపు గౌరవాన్ని కల్పించడం లేదని విమర్శించారు నిర్దిష్టమైన పనిగంటలు లేకుండానే వెట్టి చాకిరి చేయిస్తున్న కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు మహిళా శ్రామికులైన ఆశా వర్కర్ల శ్రమను కేంద్ర ప్రభుత్వం చులకనగా చూస్తుందని పేర్కొన్నారు. ఆశా వర్కర్లు లేకపోతే గ్రామీణ ప్రాంత వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోతాయని తెలిపారు ఆశా వర్కర్లకు పని కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అర్హతను బట్టి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 18 వేల రూపాయలు వేతనం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ధర్నాలు పోరాటాలు నిర్వహించకుండా పోలీసులు ఉపయోగించి నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అరెస్టులు చేస్తూ కేసులు బనాయిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని విమర్శించారు కార్మిక హక్కుల్ని అరించటంలో కార్మికులపై నిర్బంధాన్ని ప్రయోగించడంలో కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఒకే విధమైన వైఖరిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు ఇప్పటివరకు ఎందుకు జీవో విడుదల చేయలేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ చనిపోతే అంత్యక్రియలు ఖర్చు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటమే మార్గమని పేర్కొన్నారు. సిఐటియు నిర్వహించిన పోరాటాల వల్లనే ఆశా వర్కర్లకు గుర్తింపు వచ్చిందని తెలిపారు. అసలు వేతనమే లేని స్థానంలో నుండి 9900 వేతనం పొందేటువంటి స్థాయికి ఆశ వర్కర్లు వచ్చారంటే అందుకు సిఐటియు పోరాటాలే కారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహాసభల ప్రారంభ సూచకంగా సిఐటియు జెండాని ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి గారు ఆవిష్కరించారు. ఈ మహాసభల్లో సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు.గత మూడు సంవత్సరాల కాలంలో ఆశా వర్కర్లు నిర్వహించిన పోరాటాలు సాధించిన విజయాలను జిల్లా కార్యదర్శి రాజశ్రీ మహాసభ ముందు ఉంచారు. ఈ జిల్లా మహాసభకు జిల్లా అధ్యక్షురాలు ఇందిరా అధ్యక్ష వహించగా సిఐటియు జిల్లా నాయకులు రాజనర్సు బుధవారం అరుణ్ కుమార్, వీరయ్య ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విటమిన్ బి12 లోపం వచ్చేందుకు ముఖ్య కారణాలు ఇవే ఈ లోపం ఉంటే ఏం చేయాలి..?

మన శరీరానికి కావల్సిన ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి12 కూడా ఒకటి. ఇది మన శరీరంలో అనేక విధులను నిర్వహిస్తుంది. ఎర్ర రక్త కణాల తయారీకి, నాడీ మండల వ్యవస్థకు, శరీరంలో శక్తి స్థాయిలకు మనకు విటమిన్ బి12 అవసరం అవుతుంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది విటమిన్ బి12 లోపం బారిన పడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. 2023లో ప్రచురించబడిన ఓ అధ్యయనం ప్రకారం యుక్త వయస్సులో ఉన్న ప్రతి ముగ్గురిలో ఒకరు విటమిన్ బి12 లోపంతో బాధపడుతున్నట్లు తేలింది. విటమిన్ బి12 లోపిస్తే మన శరీరం మనకు పలు లక్షణాలు తెలియజేస్తుంది. తీవ్రమైన అలసట, నాడుల సమస్యలు, మెడ, భుజాల నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే విటమిన్ బి12 లోపిస్తే వెంటనే చికిత్స తీసుకోవాలి. డాక్టర్లు విటమిన్ బి12 సప్లిమెంట్లను ఇస్తారు. వీటిని వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకుంటే మనం ఈ లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు.

**శాకాహారుల్లో..**

విటమిన్ బి12 లోపం వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. శాకాహారుల్లో విటమిన్ బి12 లోపం వచ్చేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని ఇటీవలే కొందరు సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో వెల్లడైంది. సుమారుగా 50 శాతం మంది శాకాహారుల్లో విటమిన్ బి12 లోపం వచ్చే చాన్స్ ఉంటుందని వారు అంటున్నారు. ఎందుకంటే విటమిన్ బి12 ముఖ్యంగా మనకు మటన్, కోడిగుడ్లు, పాల ఉత్పత్తుల ద్వారా లభిస్తుంది. అయితే ఈ ఆహారాలను కొందరు శాకాహారులు తీసుకోరు. ఫలితంగా విటమిన్ బి12 లోపం ఏర్పడుతుంది. కనుక మాంసాహారుల కంటే శాకాహారుల్లోనే ఈ విటమిన్ లోపం ఏర్పడే అవకాశం ఎక్కువని సైంటిస్టులు చెబుతున్నారు.




**గ్యాస్ ట్రబుల్ ఉంటే..**

ఇక గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారిలోనూ విటమిన్ బి12 లోపం వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. ఎందుకంటే మనం తినే ఆహారంలో ఉండే విటమిన్ బి12ను శరీరం సరిగ్గా శోషించుకోదు. గ్యాస్ ట్రబుల్ ఉన్నవారిలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. కనుక విటమిన్ బి12 లోపించేందుకు గ్యాస్ ట్రబుల్ కూడా ఒక కారణమని చెప్పవచ్చు. గ్యాస్ ట్రబుల్ సమస్య దీర్ఘకాలికంగా ఉన్నవారు కచ్చితంగా విటమిన్ బి12 లోపం ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. విటమిన్ బి12 లోపం ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. విటమిన్ బి12 ఉండే ఆహారాలను తినాలి.

**వయస్సు మీద పడడం..**

వయస్సు మీద పడడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. వయస్సు మీద పడడం వల్ల శరీరం మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను సరిగ్గా శోషించుకోలేదు. దీని వల్ల విటమిన్ల లోపం ఏర్పడుతుంది. కనుక వయస్సు పైబడుతున్నవారు ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. కొన్ని రకల మందులను వాడే వారిలోనూ విటమిన్ బి12 లోపం ఏర్పడుతుంది. ముఖ్యంగా డయాబెటిస్, గ్యాస్ ట్రబుల్ సమస్యలకు గాను మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుందని చెబుతున్నారు. ఆటో ఇమ్యూన్ వ్యాధుల కారణంగా కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశం ఉంటుందని అంటున్నారు. విటమిన్ బి12 లోపిస్తే తీవ్రమైన నీరసం ఉంటుంది. చిన్న పనిచేసినా అలసిపోతారు. చేతులు, కాళ్లలో స్పర్శ లేనట్లు అనిపిస్తుంది లేదా ఆయా భాగాల్లో సూదుల్తో గుచ్చినట్లు అనిపిస్తుంది. అలాగే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గుతాయి. ఏ పని మీద దృష్టి సారించలేరు. కామెర్లు, నాలుక వాపు వంటి సమస్యలు కూడా కనిపిస్తాయి.

**విటమిన్ బి12 ఉండే ఆహారాలు..**

కనుక విటమిన్ బి12 లోపం ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలి. వారు విటమిన్ బి12 సప్లిమెంట్లను ఇస్తారు. వాటిని వాడుకోవాలి. అలాగే ఆహారంలో భాగంగా చికెన్, మటన్, మటన్ లివర్, చేపలు, గుడ్లు వంటి వాటిని తీసుకుంటే విటమిన్ బి12 పొందవచ్చు. శాకాహారులు పాలు, చీజ్, పెరుగు వంటి వాటిని తీసుకుంటే ఈ లోపం నుంచి బయట పడవచ్చు. అలాగే తృణ ధాన్యాలు, పుట్టగొడుగుల్లోనూ విటమిన్ బి12 లభిస్తుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకున్నా కూడా ఈ లోపం నుంచి బయట పడవచ్చు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559